


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 04-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 229 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పరిశోధన రంగంలో ఎన్ఎఆర్ఎల్ కృషి అభినందనీయం

- జ్ఞాన సముపార్జనే ధ్యేయం కావాలి
- కొత్త పరిశోధనలపై దృష్టిపెట్టాలి
- జాతీయ వాతావరణ పరిశోధన సంస్థ సందర్శన
- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



తిరుపతి: యువతరం సంపాదనపై కాకుండా జ్ఞాన సముపార్జనపై దృష్టిసారించాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా తిరుపతి చేరుకున్న ఆయనకు రేణిగుంట విమానాశ్రయంలో అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గాదంకిలోని జాతీయ వాతావరణ పరిశోధన సంస్థ (ఎన్ఎఆర్ఎల్)ను సందర్శించిన ఆయన.. అక్కడ పలు విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎన్ఎఆర్ఎల్‌లో ఎమ్మెస్టీ రాడార్, డాటా సెంటర్, హెచ్ఎఫ్ రాడార్‌ల పనితీరు గురించి అక్కడి శాస్త్రవేత్తలు ఉపరాష్ట్రపతికి వివరించారు. అనంతరం అక్కడి శాస్త్రవేత్తలతో సమావేశమైన వెంకయ్యనాయుడు.. పరిశోధన రంగంలో ఎన్ఎఆర్ఎల్ చేస్తోన్న కృషిని కొనియాడారు. ప్రపంచంలోనే రెండో అత్యుత్తమ వాతావరణ పరిశోధన సంస్థగా దీనిని అభివర్ణించిన ఆయన... కొత్త శాస్త్రవేత్తలు నూతన పరిశోధనలపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థుల నూతన పాఠ్యప్రణాళిక ముసాయిదాలో హిందీని చేర్చటంపై తన అభిప్రాయం వ్యక్తం చేసిన ఆయన.. హిందీ భాషను బలవంతంగా ప్రవేశ పెట్టడం.. గుడ్డిగా వ్యతిరేకించటం సరికాదని వ్యాఖ్యానించారు. అనంతరం అక్కడి నుంచి తిరుపతి లోని పద్మావతి అతిథి గృహానికి చేరుకున్నారు. అనంతరం ఉప రాష్ట్రపతి తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటారు.



# అవినీతిని సహించను



- నేనే ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తా!
- వైద్య ఆరోగ్య శాఖాధికారులతో సమీక్ష
- ఏపీలో ఆశావర్కర్లకు తీపి కబురు
- భారీగా పెరిగిన వేతనాలు!

అమరావతి: అవినీతికి ఏమాత్రం ఆస్కారం ఉన్నా సహించేది లేదని జగన్ స్పష్టం చేశారు. ప్రతి విభాగం తమ సొంతదని భావించి పని చేస్తేనే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విధానాలే మనకు ఆదర్శమని చెప్పారు. ఆయన అప్పట్లో అమలు చేసిన ఆరోగ్యశ్రీ, 108 సర్వీసులు వంటి అనేక విధానాలను పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని జగన్ గుర్తు చేశారు. 108, 104 సర్వీసులను ప్రక్షాళన చేసి.. వాహనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చేయాలని సీఎం ఆదేశించారు. వైద్యఆరోగ్య శాఖకు పూర్వవైభవం తేవాలని.. దేశమంతా ఏపీ వైపు చూసేలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.



**ఏపీలో ఆశావర్కర్లకు తీపి కబురు**

ఆశా వర్కర్లకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలోని ఆశావర్కర్ల వేతనాలను రూ.3వేల నుంచి రూ.10వేలకు పెంచాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వైద్య తరువాయి 2లో..

## నేడు శారదాపీఠ సందర్శనకు సీఎం జగన్

అమరావతిః శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామీజీ దర్శనానికి ఇటీవల ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంగళవారం విశాఖలోని శారదా పీఠాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా జగన్ విశాఖకు రానున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు అమరావతి నుండి విశాఖపట్టణానికి రానున్న ఏపీ సీఎం జగన్ విశాఖ ఎయిర్‌పోర్ట్ నుండి నేరుగా శారదా పీఠానికి చేరుకొంటారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత నేరుగా శారద పీఠానికి చేరుకొని ఆయన ఆశీస్సులు తీసుకొంటారు. సుమారు రెండు గంటల పాటు విశాఖలో శారదా పీఠాధిపతి స్వరూపానందస్వామితో తరువాయి 2లో..



(ఫైల్ ఫోటో)

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాస ఘన విజయం



**మూడు స్థానాల్లోనూ కారు జోరు**

**కేటీఆర్ అభినందనలు..**

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ తెరాస ఘన విజయం సాధించింది. ఈ మూడు తరువాయి 2లో..

## రైతుబంధు నిధులు విడుదల

హైదరాబాద్: తెలంగాణ రైతులకు శుభవార్త. రైతుబంధు పథకానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.6900 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నిధులు విడుదలకు సంబంధించి పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ వ్యవసాయ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. రైతుబంధు పంటల పెట్టుబడి సాయాన్ని రూ.4వేల నుంచి రూ.5వేలకు పెంచుతూ గతంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. దీంతో రైతుబంధు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు ఒక పంటకు రూ.5వేలు అందించనున్నారు. త్వరలో వర్షాకాల సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సాయాన్ని రైతులకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకనుగుణంగా ఈ రోజు నిధులు మంజూరు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోంది. ఈ నెల 7, 8 తేదీల్లో ఎంపీపీ, జడ్పీ ఛైర్మన్ల పరోక్ష ఎన్నిక జరిగిన అనంతరం రైతుబంధు సాయాన్ని పంపిణీచేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మొత్తాన్ని విడుదల చేసే తేదీలను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రకటించనుంది.

## రాజకీయాలనుంచి తప్పుకుంటా

- ఆసక్తి లేకపోవడమే.. వేరే కారణం లేదు
- తనకు సహకరించిన పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు
- జేసీ దివాకర్‌రెడ్డి సంచలన నిర్ణయం!

అనంతపురం: సీనియర్ నేత, మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోవాలని అనుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం అనంతపురంలోని ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు 40 ఏళ్లుగా సహకరించిన పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. తన తండ్రి సంజీవ్‌రెడ్డి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని.. కానీ ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా తప్పుకోవాలని భావిస్తున్నట్లు జేసీ వెల్లడించారు.

ప్రధాని మోదీతో సీఎం జగన్ సఖ్యతగా తరువాయి 2లో..









### ఉత్తరాంధ్రలో పిడుగులతో కూడిన భారీ వర్షం!



- ఉదయం 10 గంటల నుంచి వర్షాలు
- ఉపరితల ద్రోణి కారణంగా వానలు
- ముందే హెచ్చరించిన అధికారులు

విశాఖపట్నంః ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన భారీ వర్గం కురుస్తోంది. సోమవారం ఉదయం 10 గంటల నుంచి శ్రీకాకుళం, టెక్కలి తదితర ప్రాంతాలతో పాటు తరువాయి 2లో..



# మాట ఇచ్చారు...మాయచేస్తారా?...

## గోశాల రైతుల గగ్గోలు




విజయనగరం: పాడి ..పంట అభివృద్ధి కోసం .. పశువుల రక్షణ కోసం గోశాలలు నిర్మించుకోండి. మీకు నిధులు మేం ఇస్తాం అంటూ గ్రామగ్రామాన ప్రచారంతో ఊదరగొట్టారు. 2 పశువాలలకు లక్ష రూపాయలు, 4 శాలలకు లక్షా, 50 వేలు, 6 శాలలకు లక్షా, 80 వేల చెప్పారు. 10 శాతం రైతు పెట్టుబడిగా పెడితే 90 శాతం నిధులు ప్రభుత్వం ఇస్తుందని మా దగ్గరకు వచ్చి జిల్లా అధికారులు ఆశ కల్పించారు. సరే నిధులు వస్తాయి కదా అని మొత్తం రైతులు అప్పులు చేసి పశుశాలలు నిర్మించుకుంటే..7 నెలలైంది. అతీగతీ లేదు. సరికథా ప్రభుత్వ నిధులు వస్తాయిలెండి అని అధికారులు రైతులని మభ్యపెడుతున్నారు.

చేని అప్పులకు వడ్డీలు కట్టలేక...కొరివితో తలగోక్కున్నట్టు అయింది మా స్థితి అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నాకు దిగారు. బిల్లులు చెల్లించమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

ఇలా మాట ఇచ్చి మాయ చేస్తే ఎలా అని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, కార్యదర్శి రెడ్డి రమణమూర్తి తదితర రైతులు వాపోయారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్‌లో మూల్యం చెల్లించాలి

***జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి***

విజయనగరం : ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు కొనసాగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం మీకోసం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని పారిశుధ్యం, మంచినీటి సరఫర, సీజనల్ వ్యాధులపై అప్రమత్తతతో ఉండాలని కోరారు. గత ఏడాది సీజనల్ వ్యాధులతో మరణాలు సంభవించాయని, ఈ ఏడాది అలాంటి సంఘటనలు జరగరాదని హెచ్చరించారు. నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్‌లో మూల్యం చెల్లించాల్సివస్తుందని అన్నారు. వ్యవసాయానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

విత్తనాలు అర్హతగల రైతులకు అందేలా చూడాలన్నారు. ఆసుపత్రులు పరిశుభ్రత పాటించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రక్షితమంచినీటి పథకాలు సత్వరమే మరామ్మత్తులు చేయాలని, ట్యాంకులు పరిశుభ్రంగా ఉండాలని, క్లోరినేషన్ నీటిని అందించాలని తెలిపారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జె.సీతారామారావు, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగ విషయంలో వై.యస్.జగన్ నిర్ణయాలు చారిత్రాత్మకం - వై.యస్.ఆర్.ఎస్.యు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగ విషయంలో తీసు కున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బి. కాంతారావు అన్నారు. 44వేల స్కూళ్ళలో ఇంగ్లీష్ మీడయం ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తున్నాం. అదే విధంగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యత పెంచడానికి ప్రయత్నిస్తుండటాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నాము. రేషనలైజేషన్ పేరుతో చంద్రబాబు మూసివేసిన ప్రభుత్వ స్కూళ్ళను రీ ఓపెన్ చేయమనడాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నాము.

**వై.యస్. జగన్ మోహన్‌రెడ్డికి సాదర స్వాగతం** : ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ఎన్నికై మొట్టమొదటి సారిగా విశాఖపట్నం విచ్చేయుచున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం సాదర స్వాగతం పలుకుతుంది. జిల్లాలోని విద్యార్థులంతా విశాఖపట్నం ఎయిర్‌పోర్టు నేడు ఉదయం 9 గం॥లకు తరలి రావలని వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బి.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎమ్.కళ్యాణ్, విద్యార్థినాయకులు బి.భుజంగరావు, నవీన్, భరత్, త్రినాథ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో భీమిలికి ప్రాధాన్యత ఇవ్వాలి

భీమునిపట్నం : నవ్యాంధ్ర ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంత్రివర్గంలో భీమిలికి ప్రాధాన్యత ఇవ్వాలని ఫోరం ఫర్ బెటర్ భీమిలి అధ్యక్షులు రాజేటి బసవకృష్ణమూర్తి సోమవారం భీమిలి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోరారు.

భీమిలి నియోజకవర్గం భౌగోళికంగా, జనాభా పరంగా రాష్ట్రంలోనే పెద్ద నియోజకవర్గం అని, మూడు మండలాలు ఒక మునిసిపాలిటీ కలిగిన భీమిలికి మంత్రి వర్గంలో చోటు కల్పిస్తే అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. స్థానికంగా గెలచిన ముత్తంశెట్టి శ్రీనివాస్‌రావు వివాదరహితుడు గతంలో శాసన సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా అనుభవం ఉన్నవ్యక్తి జిల్లాలో అధికాలతో మంచి సంబందాలు కలిగిన వ్యక్తి అటువంటి అవంతికి మంత్రి వర్గలో స్థానం కల్పిస్తే భీమిలితో పాటుగా జిల్లా అభివృద్ధికి పథంలో పయనిస్తుందని బసవ కృష్ణ మూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు వూడికల అశోక్, మల్లాడి జగధీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## అవినీతిని సహించను

ఆరోగ్య శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం ఈ మేరకు పలు సూచనలు చేశారు. శాఖ పనితీరును మెరుగుపరిచి, సమూల ప్రక్షాళన దిశగా దేశంలోనే ఆదర్శవంతమైన విధానాలను అమలు చేయాలని అధికారులను జగన్ ఆదేశించారు. పేదలకు ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. వైద్యఆరోగ్య శాఖ సమూల ప్రక్షాళనకు ఆరోగ్య రంగంలోని నిపుణులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని.. ముఖ్యమంత్రి కార్యాలయం తరపున ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి పి.వి.రమేష్ ఆ కమిటీ సమన్వయ బాధ్యతలు చూస్తారన్నారు. వైద్యఆరోగ్య శాఖకు చెందిన అధికారులతో ఆ కమిటీ సమాలోచనలు జరిపి 45 రోజుల్లో నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు.

ఈ శాఖను నేనే ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తా!

ఎన్టీఆర్ వైద్యసేవను వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీగా పేరు మార్చాలని జగన్ ఆదేశించారు. ఈ శాఖ తనకు అత్యంత ప్రాధాన్యతతో కూడినదని.. తానే ప్రత్యక్షంగా ఈ శాఖ పనితీరును పర్యవేక్షిస్తానని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంబులెన్సుల స్థితిగతుల పనితీరుపై ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను జగన్ ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తిస్థాయి అవసరాలు తీర్చేందుకు ఏయే చర్యలు తీసుకోవాలనే అంశాలపై సమగ్రంగా నివేదిక రూపొందించి అందజేయాలని సూచించారు. వాస్తవాలకు దగ్గరగా పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, ఇతర పోస్టుల భర్తీపై జగన్ సానుకూలంగా స్పందించారు. పోస్టుల భర్తీ, ఆర్థిక అవసరాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై నివేదికను తక్షణమే రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

సౌకర్యాలు లేవని సీట్ల కేటాయింపు చేయకపోతే ఎలా?

వైద్యవిద్యలో ఇటీవల జరిగిన పరిణామాలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు పెంచడానికి అడ్డంకులు ఎందుకు వస్తున్నాయని.. సౌకర్యాలు లేవని సీట్ల కేటాయింపు చేయకపోతే దానిపై ఎందుకు గట్టిగా చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. నిబంధనలను వెంటనే సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా వైద్యవిద్య అందేలా చర్యలు చేపట్టాలని జగన్ స్పష్టం చేశారు. నకిలీ మందులు, నాణ్యత లేని ఔషధాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే సరైన ధరలకు నాణ్యమైన మందులు లభిస్తాయనే విశ్వాసం ప్రజల్లో తీసుకురావాలని.. ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య పరికరాలు, మందులు, మౌలిక సౌకర్యాల టెండరింగ్ విధానాలను పునఃసమీక్షించాలని ఆదేశించారు. మొత్తం వైద్య ఆరోగ్య వ్యవస్థలో సమూల మార్పులు రావాలని.. కింది నుంచి పైస్థాయి వరకు పూర్తి ప్రక్షాళన దిశగా చర్యలు ఉంటాయని సీఎం జగన్ స్పష్టం చేశారు.

ఈ సమీక్షకు సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ సలహాదారు అజయ్ కల్లాం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రమేశ్, వైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నేడు శారదాపీఠ సందర్శనకు సీఎం జగన్

భేటీ అవుతారు. మంత్రివర్గ విస్తరణ కోసం వైఎస్ జగన్ శారదా పీఠాధిపతి సలహాలను తీసుకొంటారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే జగన్ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శారదా పీఠాధిపతి స్వరూపానంద స్వామితో భేటీ అనంతరం జగన్ అమరావతికి చేరుకుంటారు. వివిధ శాఖల సమీక్షల్లో పాల్గొంటారు. ఎన్నికలకు ముందు శారదా పీఠాధిపతిని కలిసి జగన్ ఆశీస్సులు తీసుకున్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ కూడ శారదా పీఠాధిపతి ఆధ్వర్యంలో రెండు దఫాలు హోమాలు నిర్వహించిన విషయం తెలిసిందే. జగన్ ఎన్నికలకు ముందు ఏ పని చేసినా శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామీజీ ఆశీర్వాదంతోనే చేశారు. ఆయనపట్ల జగన్ యెనలేని గౌరవాన్ని ప్రదర్శిస్తారు. కనుకే వైసీపీ నుండి రాజకీయ ప్రముఖులు స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ ఆశీర్వాదం కోసం బారులు తీరుతున్నారు. ఈ నేపథ్యంలోనే రాజకీయ ప్రముఖుల తాకిడితో శారదా పీఠానికి ప్రాముఖ్యత పెరిగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాస ఘన విజయం

స్థానాలకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టారు. వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాస అభ్యర్థి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై 825 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. నల్గొండలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి లక్ష్మిపై తెరాస అభ్యర్థి చిన్నపరెడ్డి 226 ఓట్ల తేడాతో గెలుపొందారు. రంగారెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి.. కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్‌రెడ్డిపై 244 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.

కేటీఆర్ అభినందనలు..

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అభినందనలు తెలిపారు. అభ్యర్థుల విజయానికి కృషి చేసిన జిల్లా నేతలకు కృతజ్ఞతలు చెప్పారు.

## రాజకీయాలనుంచి తప్పుకుంటా

వ్యవహరిస్తున్న తీరు శుభపరిణామమని జేసీ వ్యాఖ్యానించారు. జగన్‌పై రాజకీయ విమర్శలు చేశా తప్ప ఎప్పుడూ ద్వేషించలేదు. జగన్ చిన్నప్పటి నుంచి నాకు తెలుసు. అలాగని నేను పార్టీ మారాలనుకోవడం లేదు అని ఆయన స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. తమ ఇద్దరి మధ్య చిన్న చిన్న భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ.. సుహృద్భావం ఉండేదని చెప్పారు. రాజకీయాలపై ప్రస్తుతం తనకు ఆసక్తి లేదన్నారు. అయితే ఎన్నికల సంఘంలో మార్పులు చేయాల్సిన అవసరముందని జేసీ అభిప్రాయపడ్డారు.

## *ఉత్తరాంధ్రలో పిడుగులతో కూడిన భారీ వర్షం!*

విజయనగరం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఉపరితల ద్రోణి కారణంగా వర్షాలు కురుస్తున్నాయని విశాఖపట్నం వాతావరణ హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. పిడుగులు పడతాయన్న సమాచారాన్ని గంటముందే ఆర్టీజీఎస్ ద్వారా ఆయా ప్రాంతాల్లోని అధికారులకు చేరవేశామని పేర్కొన్నారు. కాగా, టెక్కలి ప్రాంతంలో గాలులకు పలు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలినట్టు తెలుస్తోంది. ఈ వర్షాలతో ఎండవేడిమి ఒక్కసారిగా తగ్గి, ప్రజలు కాస్తంత ఉపశమనం పొందుతున్నారు. మధ్యాహ్నాము 12 గంటల సమయంలో వీచిన భారీ ఈదురుగాలులకు ప్రధాన రహదారిపై కూలిపోయిన విశాఖ జిల్లా గోపాలపట్నము రైతుబజారు హోర్డింగ్ అయితే అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు . ఆసమయంలో భారీగా ఈదురుగాలులు వీస్తుండటంతో రహదారిపై పాదచారులు ఎవరూ లేకపోవడం మంచిదైంది.

# పేదలకు, వృద్ధులకు చీరల పంపిణీ




గాజువాక: రంజాన్ పండగ సందర్భంగా వైకాపా గాజువాక నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అద్యక్షులుషేక్ మదీనావలి (భాషా) తండ్రి కీ.శే. షేక్ ఇస్మాయిల్

జ్ఞాపకార్థం ముస్లీం మైనారిటీ వృద్ధులకు, పేదలకు చీరలను పంపిణీ చేసారు. జీవీయంసీ 63వ వార్డు లో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపుతూ, ప్రతీ ఒక్కరూ సేవా గుణం కల్గివుండాలని అన్నారు. అన్నివర్గాలవారు అప్యాయతగా సోదరభావంతో మెలగాలని కోరారు. సర్వమతాలు ఉత్తమని, పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ స్నేహాభావంతో మెలగాలని కోరారు. షేక్ మదీనా బాషా మాట్లాడుతూ రంజాన్ పండుగ సంధర్భంగా తండ్రి జ్ఞాపకార్థం ప్రతీ ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీరలతోపాటు సేమియా, నెయ్యి, యాలికులు, వెండిఖర్జం, గోదుమ, పంచదార, జీడిపప్పును కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. సుమారు 150మందికి చీరలను పంపిణీ చేసామని, అలాగే ముస్లీం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రెడ్డిజగన్నాధం, పెదరెడ్ల ఈశ్వరరావు, ఉరుకూటి అప్పారావు, వి.రాజా, పిట్టా సూర్యప్రకాశరెడ్డి, రాము, కలీల్ రహ్మాన్ అల్లామ్, సాహిధ్, అనిఫ్, దిలీఫ్, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయునిపై తప్పుడుకేసు... ఎస్పీ సార్ విచారించండి!



విజయనగరం: జిల్లాలోని జామిగ్రామంలో గ్లూకోజ్ నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారు చేస్తున్నారన్న సమాచారంతో వాజీ న్యూస్ చానెల్‌లో పనిచేస్తున్న మండలంలో ధర్మపురి గ్రామానికి చెందిన గేదెల గోపాల్ ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ నేను మా కెమెరామెన్ దాలినాయుడుతో కలసి అచ్చటకు వెళ్ళి, తమకు వచ్చినఫిర్యాదుపై సంస్థ యజమానితో మాట్లాడుతుండగా, అక్కడ పనిచేస్తున్న కొంతమంది మా కెమెరామెన్ పైన నాపైన దాడికి పాల్పడ్డారు. ఈ విషయమై మేం జామి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినా, సదరు సంస్థ యజమాని పోలీసులపై ఒత్తిడి తెచ్చిన కారణంగా తమపైన తప్పుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేసారని, దీనిపై విచారణ చేపట్టి, న్యాయం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ పూర్తి స్థాయి విచారణ చేసి, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా విజయనగరం డిఎస్పీని ఆదేశించారు.సోమవారం జిల్లా ఎస్పీకార్యాలయంలో జరిగిన ప్రజాఫిర్యాదుల వేదికను జిల్లా ఎస్పీ నిర్వహించారు.ఇందులో జిల్లా నుంచి 16 ఫిర్యాదులు వచ్చాయి. విజయనగరం పట్టణానికి చెందిన సూర్యం అనే వ్యక్తి ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తాము సుశీలారాణి అనే ఆమెవద్ద నుండి సర్వే నం. 138/3,4,5గల స్థలంను కొనుగోలు చేసినట్లు, అయినప్పటికి సదరు స్థలంను మరలా వేరే వ్యక్తికి అమ్మివేసి, తనను మోసగించారని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ డాక్యుమెంట్లును పరిశీలించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా విజయనగరం రూరల్ సిఐను ఆదేశించారు.గరుగుబిల్లి మండలానికి చెందిన జగన్మోహనరావు ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తనకు చెందిన వ్యవసాయ భూమిని పశ్చిమ గోదావరికి చెందిన మేకా వీరాస్వామికి 2016లో మూడు సం॥లకు లీజు ఇచ్చినట్లు, సదరు వ్యక్తి అగ్రిమెంటు ప్రకారం 2018 జనవరి నుండి తనకు లీజు డబ్బులను చెల్లించడం లేదని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ విచారణ చేపట్టాలని, ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ విచారణ జరిపి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా విజయనగరం 2వపట్టణ సిఐను ఆదేశించారు.విజయనగరం పట్టణానికి చెందిన లక్ష్మణ అనే వ్యక్తి ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తాను ఎల్ఐసి హెచ్‌ఎఫ్‌ఎల్‌లో రుణం తీసుకొని, పద్మావతినగర్ 1వ లైనులో ఇంటిని కొనుగోలు చేసినట్లు, సదరు ఇంటి హద్దులు మేరకు ఖాళీ స్థలంకు హద్దులుగా పోల్స్ వేసుకోగా, ఇద్దరు వ్యక్తులు దౌర్జన్యంగా పోల్స్‌ను తొలగించినట్లు, పునాదులు నిర్మాణం కూడా చేపట్టినట్లు, తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు.సాలూరుకు చెందిన గాయత్రి ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తనకు కడపకు చెందిన 2018లో నారాయణ స్వామి అనే వ్యక్తితో వివాహం జరిగిందని, తనను అదనంగా కట్నం తెమ్మని వేధింపులకు గురి చేస్తున్న కారణంగా సాలూరు పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా, కేసు నమోదు చేసారని, న్యాయం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సి.ఎం, నాయుడు, సిఐలురామకృష్ణ, ఎస్బీ ఎస్ఐ నీలకంఠం పాల్గొన్నారు.

# జనంతో కిక్కిరిసిన ఎమ్మెల్యే అదీప్ అభినందన సభ



పరవాడ:మండలకేంద్రమైన పరవాడ సంతబయల రాష్ట్ర ఇసి సభ్యులు పైల శ్రీనువా సురావు అద్యక్షతన జరిగిన స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అభినందన సభ జనంతో కిక్కిరిసిపోయింది. పరవాడ బిసి కోలనీ నుండి విజయోత్సవ ర్యాలీని ప్రారంభము అయ్యి సినిమా హల్ మీదగా పరవాడ సంత బయల కు చేరుకుంది. ముందుగా పరవాడ మాజీ ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు (నాయుడుబాబు) కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరము అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అనకాపల్లి ఎంపి బి.సత్యవతిమ్మ, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ లు హజరైన్నారు. వీరిని గజమాలతో సత్కరించారు. స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లడుతూ నాపై నమ్మకముతో నన్ను అత్యంత మెజార్టితో గెలిపించిన ప్రతి ఒక్కరికి నేను రుణపడి ఉంటాను అని అన్నారు. ప్రజలుకు అవినీతిరహితపాలన అందించడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానుఅని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలుకు ఇచ్చిన హమీలు అన్ని తప్పకుండా నేరవేర్చుతాను అని అన్నారు. పరవాడ మండల ప్రజలు తన వెంట ఉంటూ అత్యదిక మెజార్టి ఇచ్చారనీ అయన అన్నారు. ఎంపి సత్యవతిమ్మ మాట్లడుతూ అతి తక్కువ సమయంలో నన్ను అదిరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు మాట్లడుతూ ప్రజలుకు, ప్రభుత్వాలుకు కేవలం ప్రజాప్రతినిదిలే ఉంటూ వారి సమస్యను పరిష్కరిస్తామనీ అన్నారు.

## నూతన వధూవరులను అశీర్వదించిన ఎంపి, ఎమ్మెల్యే



పరవాడ: పరవాడ మండలము భరణికము గ్రామంలోగల మండల వైసిపి యూత్ అద్యక్షుడు పెదిశెట్టిశేఖర్ కు ఇటీవల వివాహము జరిగింది. నూతన వధూవరులు (పెదిశెట్టిశేఖర్ ,పూజ)లను అనకాపల్లి పార్లమెంటరీ సభ్యురాలుబి.సత్యవతమ్మ, పెందుర్తి శాసనసభ్యుడు అన్నంరెడ్డి అదీప్ రాజు కలిసి అశీర్వదించారు. అనంతరము విందు భోజనము స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసు రావు, అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటి కన్వీనర్ పైల హరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేవరాపల్లి మండల సమావేశం నేడు

దేవరాపల్లి: మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె .రాజకుమార్ తెలిపారు .తమ కార్యలయంలో సోమవారం స్థానిక విలేకర్లతో అయన మాట్లాడారు .ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అద్యక్షతన మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులంతా హజరు కావాలని ఆయన కోరారు .అన్ని శాఖల మండల స్థాయి ,గ్రామ స్థాయి అధికారులు శాఖల వారి నివేదికలు ,తగు సమాచారంతో హాజరు కావాలని సూచించారు .

## 'వైఎస్ఆర్ ఆసరా' పింఛన్ల పంపిణీ



ములగాడ : పారిశ్రామిక 49 వార్డు ప్రకాష్ నగర్ శివరామక ృష్ణ ఆలయం వద్ద సోమవారం 49 వార్డ్ సీవో కొండమ్మ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి వార్డు అధ్యక్షుడు పిలక రామ్మోహన్ రెడ్డి పాల్గొని ఆయన చేతుల మీదుగా వ ృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు వైయస్సార్ ఆసరా పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మున్ముందు ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అభివ ృద్ధి పనులు ప్రజలకు అందిస్తామని ఆయన అన్నారు పింఛన్లు పెంచిన సందర్భంగా పారిశ్రామిక ప్రాంత వాసులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్ల ఆనంద్ కుమార్ ర్ బి శెట్టి గణేష్ చిన్నములు మళ్ల యూత్ సభ్యులు ఆడారి నాగరాజు, రవి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### *భీమిలి,తగరపువలసలలో కుండపోత వర్షం*

భీమునిపట్నం : భీమిలి,తగరపువలస ప్రాంతాల్లో సోమవారం అనుకోని విధంగా కురిసిన భారీ వర్షానికి భీమిలి లోని వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పెద్ద పెద్ద శబ్దాలతో ఉరుములు, మెరుపులు స్థానికులను భయ భ్రాంతులకు గురి చేశాయి. చాల కాలం తరువాత ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాన్ని ప్రజలు ఎంజాయ్ చేసారు. సుమారు రెండు గంటలపాటు కురిసిన కుండపోత వర్షానికి ప్రధాన రహదారులు వర్షపు నీటితో నిండిపోయి చెరువులను తలపించాయి.

జీ.వి.యం.సి అధికారులు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ఎక్కడా నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారింది. వేడిగాలులతో అల్లాడుతున్న జనం ఒక్కసారిగా వర్షం రావడంతో సేదతీరారు.

# గిరిజనుల భూములను దోచుకోవడం సమంజసం కాదు



విశాఖ సిటీ: గిరిజనుల అయిన తమ భూములను ప్రభుత్వ అధికారి దోచుకోవడానికి ప్రయత్నించడం సమంజసం కాదంటూ ఎండాడ, వరాహగిరి నగర్ కు చెందిన గిరిజనులు సీసాల జయలక్ష్మి ఆర్ఎస్ దొర తదితరులు పేర్కొన్నారు. సోమవారం విశాఖ కలెక్టరేట్‌కు తమ భూమి విషయంలో ఫిర్యాదు చేయుటకై వచ్చిన జయలక్ష్మి, దొరలు మాట్లాడుతూ 1983లో గిరిజనుల కోసం ఎండాడ లో వరాహగిరి నగర్ లో మూడు సెంట్ల భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆ భూమి నుంచి 133వ బ్లాకును జయలక్ష్మి కొనుగోలు చేశారని కానీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి వ్యక్తి తమ భూమిని ప్రభుత్వం రద్దు చేసింది అంటూ వారిని బెదిరిస్తున్నారని తమ భూమి తమకు కావాలంటే 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లుగా జయలక్ష్మి చేస్తున్నట్లు గా జయలక్ష్మి కాలనీ నాయకుడు ఆర్ఎస్. దొర తదితరులు ఆరోపించారు. ఈ విషయమై విశాఖ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. గిరిజనుల అయిన తమ భూమిని తమకు అప్పగించి తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు .ఈ కార్యక్రమంలో లో ఆర్ ఐ ఎఫ్ అధ్యక్షులు బండి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తొలి రాజ్యసభ సభ్యుడు, పార్టీ సంస్థాగత నిర్మాణ వ్యవహారాల ఇన్చార్జ్ మరియు విశాఖ రీజనల్ కోఆర్డినేటర్ అయినటువంటి వేణుంబాక విజయసాయిరెడ్డిని ఆదివారం హైదరాబాదులో ఆయన నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ సాయి రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్నిచ్చి విశాఖ జిల్లాలో పార్టీ సాధించినటువంటి అపూర్వ విజయానికి గతంలో విజయమ్మ ఓటమికి సరైన సమాధానంగా విశాఖ ఎంపీ స్థానాన్ని కైవశం చేసుకోవడంలో అలాగే జగన్ మీద తప్పుడు కేసులు పెట్టిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ అసలు రూపాన్ని విశాఖ ప్రజలకు తెలియజేసేలా తన రాజకీయ చతురతను అపర చాణక్యతను చూపించి అపూర్వ విజయాన్ని అందించినందుకు గాను విజయ్ సాయి రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధర్మాన కలిసిన సర్వ శిక్ష అభియాన్ పి ఓ డాక్టర్ బి.శ్రీనివాస రావు



శ్రీకాకుళం: శ్రీకాకుళం రూరల్ మండలం మునసబుపేట గ్రామం లో గల మాజీ మంత్రి. ప్రస్తుత శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే ధర్మాన ప్రసాద రావును ఆయన వసతిగ ృహంలో సోమవారం శ్రీకాకుళం జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్, బి శ్రీనివాస్ కలుసుకున్నారు. వారితో పాటు ఎస్ ఎస్ ఏ కార్యాలయంలో పనిచేస్తున్న విద్య శాఖ అధికారులు శ్రీనివాస రావు, జై క ృష్ణ, సంజీవ రావు ,సత్యవతి, శ్రీకాకుళం జిల్లా ఆర్ట్ ,క్రాఫ్ట్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు గంగు వెంకటరమణలు ఉన్నారు.

ధర్మాన ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలుసుకుని వీరంతా శుభాకాంక్షలు తెలిపారు.

### సన్యాసమ్మ ఒడ్డు పండగ మహోత్సవం నేడు

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ సన్యాసమ్మ అమ్మవారి ఒడ్డు పండగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించనునట్లు ఆలయ ధర్మకర్త ,వరదపురెడ్డి లలితా నాయుడు తెలిపారు .

ఈ సందర్భంగా అమ్మవారికి తెల్లవారి జాము నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు ,అనంతరం సాయంత్రం గ్రామంలో ఘటాలు ఉరేగింపు తో పాటు గ్రామస్తులంతా అమ్మవారి ఆలయానికి చేరుకొని సన్యాసమ్మకు సాంప్రదాయ బద్దంగా మొక్కులు తీర్చుకుంటారు .తరువాత గ్రామంలో పలు సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించనునట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు లలితా నాయుడు తెలిపారు .

## వాల్తేరు రైల్వే డివిజన్ తల లేని మొండెంలా మారింది

### ఉత్తరాంధ్ర చర్చ వేదిక



డాబాగార్డెన్స్: 2014 రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన అంశాలలో ఒకటైన విశాఖ రైల్వే జోన్ అంశంను ఇప్పటికైనా నూతన కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేస్తుందని ఆశాభావాన్ని ఉత్తరాంధ్ర చర్చ వేదిక తరపున కొణతాల రామక ృష్ణ తెలిపారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామక ృష్ణ మాట్లాడుతూ వాల్తేరు డివిజన్ కు ఇప్పటికైనా సరైన న్యాయం చేయాలని కోరారు. ఉత్తరాంధ్ర సమస్యలు, రైల్వే డివిజన్ తదితర అంశాలపై నూతన కేంద్ర రైల్వే శాఖ మంత్రికి లేఖను కూడా పంపించామన్నారు. దేశంలో అత్యున్నత పెద్ద నగరాలలో విశాఖ కూడా ఒకటని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాంటి రైల్వే శాఖకు త్వరితగతిన కేంద్ర ప్రభుత్వం తగు న్యాయం చేయాలన్నారు. ప్రస్తుతం ఏపీ ఎక్స్‌ప్రెస్ రైలులో ఏసీలు పనిచేయడం లేదని ఇక్కడి బోగీలు వేరే ప్రాంతానికి మార్చారు అంటూ వార్తా పత్రికల్లో కథనాలు రావడం విచారకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి పై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తగినన్ని నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర చర్చ వేదిక ప్రతినిధులు ఎస్-ఎస్ శివశంకర్, బిశెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

### బీడీ కార్మికులకు జీవన భృతి పింఛను ఇవ్వాలి

అమరచింత: ఉమ్మడి జిల్లాలోని బీడీ కార్మికులకు ప్రభుత్వం జీవన భృతి పింఛను ఇవ్వాలని ప్రగతిశీల బీడీ కార్మిక సంఘం నాయకులు రాజు, హేమరత్నం, కుర్మన్నలు కోరారు. సోమవారం జిల్లా జేసీ వేణుగోపాల్‌కు బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. పీఎఫ్‌తో సంబంధం లేకుండా కార్మికులకు పింఛను ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సామెల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 20 ఫిర్యాదులు

విశాఖపట్నం :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. డిసిఆర్ సోమన్నారాయణ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి నాలుగు, రెండవ జోన్‌కు సంబంధించి నాలుగు, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించిఒకటి, ఆరవ జోన్‌కు సంబంధించి ఆరు, అనకాపల్లి జోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 99 పిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 99 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 99 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 31 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 17, నాలుగవ జోన్‌కు సంబంధించి 6, ఐదవ జోన్‌కు సంబంధించి 42, భీమిలి జోన్‌కు సంబంధించి మూడు ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 20, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 3, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 36, హార్టికల్చర్ విభాగంకు సంబంధించి ఒకటి, డిప్యూటి ఎడ్యూకేషన్ విభాగంకు సంబంధించి ఒకటి, వెటర్నరీ అసిస్టెంట్ విభాగంకు సంబంధించి ఒకటి, ఎస్.ఇ (యుజిడి) విభాగంకు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 14, యుసిడి విభాగానికి సంబంధించి 7, ఇతరులకు సంబంధించి 15 పిర్యాదులు అందాయి.

# విశాఖ నగర సర్వతోముఖాభివృద్ధికి అవిరళ కృషి సల్పుతాను

### *- ఎమ్.వి.వి.సత్యనారాయణ*



విశాఖపట్నం : ఎంతో సుందరమైన విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.వి.వి.సత్యనారాయణ అన్నారు. సోమవారం ఉదయం సిరిపురం సమీపంలో దత్‌ఐలాండ్‌లో ఉన్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తనకు విశాఖకు విడదీయలేని అనుబంధ ముందన్నారు. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని మొదటి ప్రయత్నంలోనే విశాఖ ప్రజలు లోక్‌సభకు నన్ను ఎన్నుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తనను ఎన్నుకున్న ప్రజల శ్రేయస్సుకు తనవంతు కృషిచేయడం జరుగుతుందన్నారు. విశాఖ నగరం అన్ని రంగాలలో పురోభివృద్ది చెందుతుందని దాన్ని మరింత వేగవంతంగా తీర్చిదిద్దడానికి అవిరళ కృషి సల్పుతానని ఈ సందర్భంగా అన్నారు. ట్రావెల్ మరియు టూరిజం, రిటైల్ వ్యాపారం, లాజిస్టిక్స్, రియల్ ఎస్టేట్, ఐటి, ఫుడ్ ప్రోసెసింగ్ మొదలగు సెక్టార్లపై ప్రత్యేక దృష్టి సారించి

ఆయారంగాలలో పురోగతి సాధించడానికి కృషి సల్పుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల అమలుకు వివిధ శాఖలతో కలసి పనిచేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు డి.వి.రాజు, కార్యదర్శి జి.వీరమోహన్, ఉపాధ్యక్షులు కంకటాల మల్లిక్, కోశాధికారి వి.సతీష్, బోర్డు డైరెక్టర్లు రొనాల్డ్ విలియమ్స్, పి.ఎల్. కె.మూర్తి, రాజగోపాల్ చౌదరి, పూనమ్ షా, డి.టి.రాజు మరియు చాంబర్స్ సభ్యులు ఎ.వి.మనీష్ రాయ్, సుంకరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్తి చేసిన వారికి గీతంలో ప్రత్యేక కోర్సులు

సాగర్‌నగర్: ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఒక్క ఇంజనీరింగులోనే కాక ఇతరత్రా విద్యా అవకాశాలను కల్పిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వివిధ కోర్సులను అందిస్తోంది.ఇంటర్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సుల వివరాలను అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.

### *ఇంటర్ తరువాత న్యాయవిద్యా కోర్సులు:*

న్యాయవాద వృత్తిలో ప్రవేశించాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోంది. ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తోంది. ముఖ్యంగా న్యాయవాద వృత్తిని స్వీకరించాలనుకునే వారికి ఇంటర్ ప్రధాన అర్హతగా స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2019 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు.

### *ఇంటర్ తరువాత బిబిఎ, బికామ్ కోర్సులు*

అలాగే ఇంటర్ తరువాత కామర్స్ మరియు మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తి చూపే వారి కోసం అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2019 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు.

### *సివిల్ సర్వీస్ శిక్షణతో బిఏ కోర్సు:*

వీటితో పాటు సివిల్ సర్వీస్ లక్ష్యంగా ఎంచుకునే విద్యార్థులకు బిఎ సోషల్ సైన్స్ కోర్సును గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిస్తున్నారు.సివిల్ సర్వీస్ తో పాటు వివిద పోటీ పరీక్షలకు సన్నధం అయ్యే విధంగా బిఏ విద్యార్థులకు మార్గదర్శకం చేస్తున్నారు.

### *బైపిసి,ఎంపిసి విద్యార్థులకు బిఎస్సీ, బిసిఎ, బిఇఎమ్ కోర్సులు:*

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ,బిఎస్సీలో బయోకెమిస్ట్రి, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్,బయోటెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.

ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించాల్సిందిగా సూచించారు.ఈ కోర్సులలో ప్రవేశం పొందగోరే వారు అడ్మిషన్ల కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు.


RELIANCE MONEY

**రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్**

బ్రాంచ్ ఆఫీసు: మాలిక్ ఎస్టేట్స్, 6-3-344, జెవై రావు పార్కు ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034 రిజిష్టర్ ఆఫీసు: "హెచ్" బ్లాక్, 1వ అంతస్తు, ధీరూబాయి అంబానీ నాలెడ్జ్ సిటీ, కోపార్ఖైరెన్, నావి ముంబయి - 400710 & కార్పొరేట్ ఆఫీసు: రిలయన్స్ సెంటర్, 6వ అంతస్తు, సౌత్ వింగ్, ఆఫీస్. వెస్టన్ ఎక్స్‌ప్రెస్ హైవే, ప్రభాత్ కాలనీ ఎదురుగా, సంతక్రజ్ (ఈస్ట్), ముంబాయి - 400055

**స్వాధీన ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టాలు, 2002 యొక్క నియమం 8(2) ప్రకారం)

ఏమనగా క్రింద పేర్కొన్న సంతకందారు సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టాలు 2002 యొక్క నియమం 8తో చదువుకొను సెక్షను 13(12) క్రింది పొందియున్న అధికారాలను అనుసరించి పేర్కొన్న నోటీసు అందిన తేది నుంచి 60 రోజుల లోపు పేర్కొనబడిన మొత్తమును తిరిగి చెల్లించమని క్రింది తెలిపిన రుణ గ్రహీతలు/సహా రుణ గ్రహీతలకు డిమాండు నోటీసు జారీ చేసియున్నారు. రుణ గ్రహీతలు/సహా రుణగ్రహీతలు నగదు చెల్లించకపోవుట వలన, సదరు రుణ గ్రహీతలు/సహా రుణ గ్రహీతలకు మరియు ప్రజానీకానికి దిగువ సంతకందారు రుణ గ్రహీతలు/సహా రుణగ్రహీతలు నగదు చెల్లించక పోవుట వలన నియమం 8తో చదువుకోవాల్సిన తెలుపబడిన చట్టపు సెక్షను 13/4) క్రింద సంతకందారుకు ఉన్న అధికారుముతో క్రింద పేర్కొన్నబడిన తేదీలలో ఆస్తులను స్వాధీన పరచకోనున్నట్లు రుణగ్రహీతలు/సహా రుణ గ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసును ఇస్తున్నారు. ముఖ్యంగా రుణ గ్రహీతలు/సహా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియపరచునది ఏమనగా ఆయా ఆస్తులతో లావాదేవీలు జరపరాదని ఏదేని అట్టి లావాదేవిలు జరిపినచో రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తీసుకొనే చర్యలకు బాధ్యులవుతారు.

| క్ర. సం. | ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత పేరు | ఆస్తుల యొక్క వివరణ | డిమాండ్ నోటీసు తేది | స్వాధీన తేది | డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.) |
|---|---|---|---|---|---|
| 1. | లోను అకౌంటు నెం. ఆర్ఎల్ఇఆర్విఐజెడ్000336178 ఆర్ఎల్ఇఆర్విఐజెడ్000343913 1. ప్రేరణ ఎడ్యుకేషనల్ సొసైటీ 2. రమణ కుండ్రపు (సెక్రటరీ) 3. భాను త్రివేణి కుండ్రపు (ట్రెజరర్) | విశాఖ జిల్లా, యలమంచిలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, దుప్పిటూరు గ్రామం, పంచాయితీ, అచ్యుతాపురం మండలం, 0 ఎకరాలు - 92 సెంట్లు (0.068 హెక్టార్లు) లేదా 4452.8 చదరపు గజాలు (3722.986 చ.మీటర్లు) వైశాల్యము గల సర్వే నెం. 425లో కవరు చేయబడినది. దీని చుట్టూ తూర్పు: రోడ్డు దక్షిణం: కుండ్రపు రామస్వామికి చెందిన స్థలం పడమర: కాలువ ఉత్తరం: కుండ్రపు రాములకు చెందిన స్థలం | 20-03-2019 | 28-05-2019 | రూ. 77,03,207.00/- (డబ్బై ఏడు లక్షల మూడు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే) |

ఇట్టి పరిస్థితులో పైన తెలిపిన విధంగా పైన పేర్కొన్న ఋణగ్రహీతలు, సహా రుణగ్రహీతలు, మరియు /లేదా వారి హామీదారులుకు (వర్తించుచోట) ఔట్‌స్టాండింగ్ డ్యూలు పైన తెలిపిన విధగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు చార్జీలతో నోటీసు పంపబడింది. 30 రోజులలోగా చెల్లించనచో తదుపరి రుణగ్రహీతలు మరియు తాకట్టుదారులు సెక్యూర్డ్ అసెట్లు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క ఫైనాన్షియల్ అసెట్లు మరియు ఎన్‌ఫోర్స్‌మెంటు యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ యొక్క నిబంధనలు 8 మరియు 9 క్రింద మరియు తదుపరి వర్తించు చట్టాల క్రింద సెక్యూర్డ్ ఆస్తులు జప్తు చేయబడును.

ప్రదేశం: విశాఖపట్నం, తేది: 04-05-2019 సం/- (అధీకృత అధికారి), రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

# విజయభాను సంపాదకీయం

## కమలం విజయవిహారం

సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీ కూటమి రెండవ సారి కూడా ఘనవిజయం సాధించడం ఆశ్చర్యకరం. ఇటీవలికాలంలో యూపీలో జరిగిన ఉప ఎన్నికల్లో, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎదురుదెబ్బలు తిన్నది. పెద్ద నోట్లరద్దు, జీఎస్టీ వంటి విధాన నిర్ణయాల వల్ల ప్రజలలో వ్యతిరేకత ప్రబలింది. అయినా సరే, ఈ బలహీనతలను అధిగమించి బీజేపీ విజయపథంలో దూసుకుపోవడానికి మోదీ- అమిత్‌షా రాజనీతి ఒక కారణమైతే ప్రతిపక్ష బలహీనత మరో కారణం. యూపీలో ఎస్పీ, బీఎస్పీతో కూడిన బలమైన కూటమి కూడా బీజేపీ రథానికి ఎదురు నిలువలేకపోయింది. బీజేపీ తనకు సంప్రదాయంగా బలమైన దుర్గాలైన హిందీ రాష్ట్రాలను కాపాడుకోవడంతోపాటు పశ్చిమాన గుజరాత్, మహారాష్ట్రలలో పట్టు సడలకుండా జాగ్రత్తపడ్డది. దీనికి అదనంగా తూర్పున పశ్చిమబెంగాల్, ఒడిశాలతో పాటు ఈశాన్యంలోకి చొచ్చుకపోవడం విశేషం. దక్షిణాదిన కర్ణాటకలో కాంగ్రెస్- జేడీఎస్ ఉమ్మడి దాడిని తిప్పికొట్టిన బీజేపీ తెలంగాణలో కూడా నాలుగు స్థానాలను కైవసం చేసుకోవడం కొత్త పరిణామం. బలమైన భావజాలం, పటిష్టమైన వ్యూహం, ఉధృత ప్రచారం, క్షేత్రస్థాయిలో సామాజిక వర్గాల సమీకరణ కలిగిన బీజేపీ ముందు ప్రతిపక్షాలు నిలువలేకపోయాయి. బీజేపీ ఘన విజయం సాధించడంలో ప్రతిపక్షాల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముందే జరిగి, టీఆర్ఎస్ మళ్ళా అధికారానికి వచ్చింది కనుక లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పక్క రాష్ట్రమైన ఏపీలో ఉన్నంత హడావుడి కనిపించలేదు. ఎన్డీయేకు మెజారిటీ లభించకపోతే ప్రాంతీయ పార్టీలకు ప్రాధాన్యం లభించేది. మన బలాబలాలతో నిమిత్తం లేకుండా, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా సఖ్యంగా ఉండటం ముఖ్యమంత్రి కేసీఆర్ విధానం. గత ఐదేండ్లు కూడా ఇదే విధానాన్ని అనుసరించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ ఘోర పరాజయం పొందింది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మొదటి ఐదేండ్లు చంద్రబాబు అనుసరించిన విధానాలే టీడీపీ పతనానికి దారితీశాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ వ్యూహమే సరిగ్గా లేదు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లో బీజేపీపై స్వల్ప ఆధిక్యం సాధించిన నేపథ్యంలో అక్కడ పార్టీని సుస్థిరం చేసుకోవలసింది. కానీ బీజేపీతో తలపడటం మాని తటస్థపక్షాలను దెబ్బకొట్టడంపై ఎక్కువ దృష్టి సారించారు. ప్రతిపక్షాలను కూడగట్టకపోగా వైషమ్యం పెంచుకున్నారు. మోదీ ప్రచారానికి దీటుగా సైద్ధాంతిక ప్రాతిపదికతో ప్రజలలో వెళ్ళలేకపోయారు. ప్రాంతీయ పార్టీ నాయకులకు కూడా విజ్ఞత కొరవడింది. 1977 ఎన్నికల్లో ఇందిరాగాంధీకి దీటైన నాయకులు ప్రతిపక్ష శిబిరంలో లేరు. అయినా ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి విలువలు, సిద్ధాంతా లు పునాదిగా ప్రచారం చేసి కాంగ్రెస్‌ను ఓడించగలిగాయి. మోదీకి ప్రత్యామ్నాయ నాయకుడిగా రాహుల్ నిలబడలేరనేది తెలిసిందే. ఈ నేపథ్యం లో ప్రాంతీయపార్టీలన్నీ ఒక ఫ్రంట్‌గా ఏర్పడి, స్పష్టమైన రాజకీయ, ఆర్థిక ఎజెండాతో ప్రజల ముందుకుపోవలసింది. వ్యవసాయ సంక్షోభాని కి పరిష్కారం వంటి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాల్సింది. దీనివల్ల హిందీ ప్రాంతాలలో కూడా భిన్న శక్తులు ముందుకువచ్చేవి. దేశ ప్రజలకు ప్రత్యామ్నాయం కనిపించేది. కానీ కేసీఆర్ చేసిన ఫెడరల్ ఫ్రంట్ ప్రతిపాదన ప్రాధాన్యాన్ని మిగతా ప్రాంతీయపార్టీల నాయకులు అర్థం చేసుకోలేకపోయారు. దీనివల్ల ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీకి మోదీ ఉధృత ప్రచారాన్ని తిప్పికొట్టి మెజారిటీ స్థానాలు కాపాడుకోవడం ఎంతో కష్టమైంది. టీఆర్ఎస్, బీజేడీ, తృణమూ ల్ కాంగ్రెస్, డీఎంకే తట్టుకోగలిగినా యూపీ, బీహార్ రాష్ట్రాలలో నిలువలేకపోయాయి. ఏడు దశల పోలింగ్ ముగియగానే ప్రతిపక్ష శిబిరంలో కదలిక వచ్చింది. కాంగ్రెస్ నాయకత్వం ప్రాంతీయ పార్టీల నాయకులతో మంతనాలు ప్రారంభించింది. ఇదే చొరవ, సంఘీభావం ఎన్నికల ముందు చూపి ఉంటే ఎంత బాగుండేది! తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముందే జరిగి, టీఆర్ఎస్ మళ్ళా అధికారానికి వచ్చింది కనుక లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పక్క రాష్ట్రమైన ఏపీలో ఉన్నంత హడావుడి కనిపించలేదు.

## గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు



ములగాడ: ప్రకృతిలొ దొరికిన ఆహారాన్ని తింటే ఆరోగ్యంగా ప్రతి ఒక్కరు ఉంటారని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు పారిశ్రామిక ప్రాంతం 46 వార్డు పరిధిలో గల ఉప్పర కాలనీలో సోమవారం అంగన్వాడిలో నమోదు కాని దూరప్రాంత గర్భిణీలకు మరియు బాలింతలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షులు కోరాడ శ్రీను ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని ఆయన చేతుల మీదగా గర్భిణీ లకు బాలింతలకు పౌష్టికా హారాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే మీరు సమయానికి ఆహారం తీసుకోవాలని గర్భిణీలకు పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీవిస్ ఆర్థిక సహాయం



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో ఉన్న దీవిస్ కంపెనీ వారు ఆంధ్ర విశ్వవిద్యాలయం లో ఈ నెల రెండు, మూడు తేదిల్లో జరిగిన ఇండస్ట్రీ అకాడమిక్స్ ఇంటరాక్షన్ మీట్ కార్యక్రమానికి ప్లాటినమ్ స్పోన్సేర్స్ షిప్ గా రెండు లక్షల చెక్‌ను దీవిస్ సామాజిక బాధ్యత విభాగానికి చెందిన ఈ ఎస్ నాగరాజు ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ పెట్రోలియెం అండ్ ఎనర్జీ డైరెక్టర్ వివిఎస్ ఆర్ కె ప్రసాద్ కు అందజేసారు. ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు చేతులు మీదుగా ప్రారంభ మైన ఈ కార్యసాల ద్వారా విద్యా వ్యవస్థ లో నాణ్యత మెరుగు పడేందుకు అదే విదంగా పరిశ్రమలలో అత్యంత నైపుణ్యత వచ్చేందుకు విద్యార్థి దశ నుంచే కావలసిన మేలుకువులు నేర్పించడం వంటి విషయాలు పై చర్చిస్తామని ఆచార్య ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎపి చాంబర్స్ అద్యక్షులు సాంబశివరావు, డాక్టర్ హెచ్ పురుషోత్తం, సి,ఎం.ఓ.ఎన్ ఆర్‌డిసి ఆచార్య కింగ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.



**24వవార్డు టీడీపీ అధ్యక్షుడు గోడి నరసింహాచారి జన్మదినోత్సవం సందర్భంగా 24వవార్డు టీడీపీ అర్బన్ జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు బెహరా వెంకటరత్నం పుష్పగుచ్ఛం సమర్పించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, అధిక సంఖ్యలోమహిళలు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.**

## యానాంలో రూ.5 కే మన భోజనం

### జూన్ నెల 6న ప్రారంభం : మంత్రి మల్లాడి

యానాం : నియోజకవర్గంలో జూన్ ఆరో తారీకు నుండి ఓల్డ్ ఏజ్ హోమ్ ద్వారా రూ 5 రూపాయలకే వేడివేడి మన భోజనం అందించనున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు.

స్థానిక బెజవాడ గార్డెన్ లో గల అగ్నికుల క్షత్రియ సంక్షేమ సేవా సంఘం వారి కళ్యాణ మండపంలో జూన్ 6వ తేదీన పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ 5 రూపాయలకే మన భోజన పథకాన్ని ఆయన ప్రారంభించనున్నారు దీనికి సంబంధించిన వెరపాటు లు ఓల్డ్ ఏజ్ హోమ్ స్వచ్ఛంద సంస్థల ద్వారా దాతల సహకారంతో ఇప్పటికే 65 లక్షల రూపాయలతో ఐజినిక్ క్యాంటీన్ నిర్మాణం చేపట్టామని ఒక బస్సు ను ఏర్పాటు చేసి దానిద్వారా యానం నియోజకవర్గంలోని 10 సెంటర్ లో గ్రామాలలో ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుమారు వెయ్యి మందికి 5 రూపాయలకే వేడివేడి మన భోజనం రెండు కూరలు సాంబారు పెరుగుతూ అందించే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు ఒక్క భోజనం తయారీకి కి రూ 35 రూపాయలు అవుతుందని 5 రూపాయలకే అందించడం వల్ల ఏడాదికి కోట్లాది రూపాయలు అవసరమని దీనికి సంబంధించి ఇప్పటికే పలువురు దాతలను సంప్రదించడం జరిగిందని వారు అందించిన సహకారంతో ఈ భోజనం కార్యక్రమం చేపట్ట నున్నామన్నారు. పేదలకు సహాయ సహకారాలు అందించాలని దాతలు దాతలు ముందుకు రావాలని ని సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు

## సమకాలీనం

### 'కుండ'

ఓ కుండ కడిగినప్పుడు చేజారకుండ
నిన్ను ప్రతిదినము శుభ్రము చేయుచుండ
ఎండ వేడిమికి నీరు వెచ్చబడకుండ
దాహార్తిని తీర్చే హిమధార ఈ కుండ
వేరెవ్వరిని నే నీళ్లు అడగకుండ
మా యింటి గదిలో ఓ మూల ఉండ
మా అందరి దాహార్తికి అండ దండ
ఏమిటీ మండే ఎండ, ఎందుకులే నీవు మాకుండ

...కవితా రచన
టి.సన్యాసిరావు

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : శుద్ధ పాడ్యమి ప.2,41; మృగశిర రా.12.23; ఉ.వ.6.16ల 7.50.

మంగళవారం 04-06-2019

**మేషం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. పెద్దల సలహాను పాటించండి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. రాబడికి మించిన ఖర్చులు తప్పనిసరి చెల్లింపులు వల్ల ఆటుపోట్లు తప్పవు. మీ సంతానం ఉన్నత విద్యల కోసం కొత్తకొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. అవివాహితుల్లో నూత నోత్సాహం చోటుచేసుకుంటుంది. **వృషభం:** ఆర్థిక లావాదేవీలు, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. ఇతరుల ముందు వ్యక్తిగత విషయాలు వెల్లడించడం మంచిది కాదని గమనించండి. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థుల మొండివైఖరి ఎంతో చికాకు కలిగిస్తుంది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మిథునం** : ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. బంధుమిత్రులతో సఖ్యత నెలకొంటుంది. స్త్రీలకు ఆరోగ్యపరమైన సమ స్యలు తలెత్తుతాయి. ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు వాయిదా పడతాయి. రాజకీయ నాయకుల పర్యటనల్లో ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. **కర్కాటకం** : ప్రేమికుల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి. ప్రయాణాలు చికాకు పరుస్తాయి. కొబ్బరి పండ్లు, పూల నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు కలిసిరాగలదు. హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. బంధువులతో సంబంధాలు మెరుగుపడతాయి. విద్యా సంస్థలలోని ఉపాధ్యా యులకు ఒత్తిడి అధికంగా ఉంటుంది. **సింహం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. ఆహార వ్యవహారాల్లో మెలకువ వహించండి. అపరిచిత వ్యక్తులు తప్పుదారి పట్టించేం దుకు యత్నిస్తారు జాగ్రత్త వహించండి. మీ ప్రమేయం లేకున్నా మాటపడవలసి వస్తుంది. వైద్య రంగాల వారికి అన్ని విధాల కలిసిరాగలదు. **కన్య** : ఉపాధ్యా యులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. అనుకోకుండా పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాల్లో కొత్తకొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు. బంధువుల నుంచి సమస్యలు తలెత్తుతాయి. స్త్రీలకు అయిన వారి నుంచి ఒక ముఖ్య సమాచారం అందుతుంది. **తుల** : హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. విద్యా సంస్థలోని వారికి ఒత్తిడి, తిప్పట అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సహం లభిస్తుంది. విదేశాల్లోని అభిమానుల క్షేమసమాచారం ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు ఎదురవుతాయి. **వృశ్చికం** :కుటుంబీకులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. చెల్లింపులు, చెక్కుల జారీలో జాగ్రత్త. దంపతుల మధ్య అకారణకలహం, చికాకులు తలెత్తుతాయి. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ బాధ్యతల్లో తప్పిదాలు దొర్లే సూచనలు ఉన్నాయి. దళారులు, బోగస్ సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలి. **ధనుస్సు** : స్త్రీలకు తల కళ్లు నరాలకు సంబంధించిన చికాకులు అధికమవుతాయి. కోర్టు వాజ్యాలు ఉపసంహరించుకుంటారు. మీ అతిథి మర్యాదలు అందరినీ సంతృప్తిపరుస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల్లో క్రమంగా నిలదొక్కు కుంటారు. చిన్ననాటి పరిచయస్తులను కలుసుకుంటారు. ఉమ్మడి వెంచర్లు, లీజు, ఏజెన్సీలకు అనుకూలం. చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. **మకరం** : సహోద్యోగుల సాయంతో ఒక సమస్య నుంచి బయటపడతారు. రుణాల కోసం అన్వేషిస్తారు. స్త్రీలకు నరాలు, కళ్ల దంతాలకు సంబంధించిన సమస్య లెదురవుతాయి. మీ సంతానం మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. ఆలయాలను సందర్శిస్తారు. **కుంభం** : కుటుంబ ఆర్థిక విషయాలు గోప్యంగా ఉంచండి. పొదుపు చేయాలన్న ఆలోచన ఫలించదు. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. బ్యాంకు పనుల్లో జాప్యం వల్ల ఇబ్బందులెదుర్కొంటారు. దూర ప్రయాణాలు అనుకూలిస్తాయి. స్వర్ణకారులు, బంగారు వ్యాపారులకు పని వారలతో చికాకులు తప్పవు. **మీనం** : గృహంలో ప్రశాంతత నెల కొంటుంది. రోజువారీ ఖర్చులే ఉంటాయి. పొదుపు పథకాలపై దృష్టిసారిస్తారు. సంబంధాలు, పరి చయాలు బలపడతాయి. పనులు నెమ్మదించినా అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం క్షేమం కాదు. సంతానం చదువుల పట్ల మరింత శ్రద్ధ వహించాలి.

## ర్యాలి క్షేత్రానికి అందుకే ఆ పేరు వచ్చిందట!



శ్రీమహావిష్ణువు లోక కల్యాణం కోసం ధరించిన రూపాలలో జగన్మోహిని రూపం ఒకటి. దేవతల నుంచి అమృతాన్ని దక్కించుకోవడానికి అసురులు ప్రయత్నిస్తూ వుండగా, వాళ్లకి అమృత భాండం చిక్కకుండా చేయడం కోసం స్వామి జగన్మోహిని రూపాన్ని ధరించాడు. అలా స్వామి తాను అనుకున్న కార్యాన్ని పూర్తిచేసిన తరువాత, పరమశివుడి కంటపడతాడు. జగన్మోహిని సౌందర్య విశేషం సదాశివుడిని ఆశ్చర్యచకితుడిని చేస్తుంది. విష్ణు మాయ కారణంగా ఆకర్షితుడైన శివుడు .. జగన్మోహినిని అనుసరి స్తాడు. ఆయన వెంబడిస్తుండటం గమనించిన జగన్మోహిని తన నడక వేగాన్ని పెంచుతుంది. అలా హడావిడిగా ఆమె వెళుతూ వుండగా ఆమె తలలో తురుముకున్న పుష్పం ఒకటి 'రాలి' పడిపోతుంది. లోక కల్యాణం కోసం వచ్చిన జగన్మోహిని తలలోని పుష్పం 'రాలి' పడిన ప్రదేశం కనుక, ఈ ప్రదేశానికి 'ర్యాలి' అనే పేరు వచ్చిందననేది ఒక కథగా చెబుతారు. ఒకే మూలమూర్తికి ముందు భాగంలో కేశవస్వామి దర్శనమిస్తూ ఉండగా, వెనుక భాగంలో జగన్మోహిని రూపం కనిపిస్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఆత్రేయపురం మండలం పరిధిలో ఈ క్షేత్రం అలరారుతోంది. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన, విశేషమైన ఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

## చెన్నకేశవస్వామి మహిమ!



శ్రీమహావిష్ణువు .. శ్రీచెన్నకేశవస్వామిగా ఆవిర్భవించిన క్షేత్రాలలో ఒకటిగా 'ఉల్లిపాలెం' కనిపిస్తుంది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని మహిమాన్వితమైన క్షేత్రాలలో ఇది ఒకటిగా వెలుగొందుతోంది. 'నగరం' మండలంలోని ఈ క్షేత్రంలో శ్రీ భూ నీలాదేవి సమేత చెన్నకేశవస్వామి పూజాభిషేకాలు అందుకుంటూ వస్తున్నాడు. ఇక్కడ స్వామి కొలువుదీరడం వెనుకనే ఆయన మహిమ ఎంతటిదో తెలుస్తుంది. పూర్వం ఇక్కడి గ్రామంలోని జమీందారుకి కలలో స్వామివారు కనిపించి తన జాడ తెలియజేసి, తనని ఈ గ్రామంలో ప్రతిష్ఠించి పూజించమని చెప్పాడట. అయితే ఇది సాధారణమైన కలే అనుకుని ఆయన తన దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నాడు. దాంతో మరుసటి రోజు రాత్రి ఆయనకి స్వామి మళ్లీ స్వప్నంలో కనిపించడమే కాకుండా, తాను చెప్పిన విషయాన్ని మరోమారు గుర్తుచేశాడట. అంతేకాకుండా వెంటనే తన మూర్తిని ఆ గ్రామానికి తరలించమంటూ తట్టి లేపాడట. అప్పుడు ఆయన ఆ పనికి పూనుకుని 'అల్లపర్రు'లోని స్వామివారి ప్రతిమను 'ఉల్లిపాలెం' చేర్చారట. అలా స్వామి తమ గ్రామానికి కోరి వచ్చాడు కనుక, ఇక్కడి ప్రజలంతా స్వామిని తమ ఇష్టదైవంగా భావిస్తుంటారు. అనునిత్యం ఆ స్వామిని కొలుస్తూ తరిస్తుంటారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# అప్పన్న అన్నప్రసాదానికి
## లక్ష విరాళం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారికి విశాఖ పట్నం విశాలాక్షినగర్ ప్రాంతానికి చెందిన కొల్లూరు వెంకట ఆదిత్య లక్ష్మీ అనే దాత లక్ష రూపాయలను కుటుంబసమేతంగా స్వామివారి అన్న ప్రసాదానికి అందజేశారు. ఈ చెక్ ను అప్పన్న దర్శనం అనంతరం ఆలయ ఏఈఓ ఆర్వీఎస్ ప్రసాద్ గారికి అందజేయటం జరిగింది.

## యానాం బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

యానాం : ఈనెల 5వతేదీ నుండి 9వతేదీ వరకు మణిపూర్ రాష్ట్రంలో నిర్వహించే 66వ జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో మన పుదుచ్చేరి రాష్ట్ర బాలర జట్టుకు యానాం బాల్ బాడ్మింటన్ క్లబ్ అధికారులు కాళ్ళడి తరుణ్ గణేష్, కర్రి నూకేష్ వర్మ, జగడం ప్రవీణ్‌కుమార్, చింతా వాసు, పెన్సింగి చిన్నిక్రిష్ణ మరియు బాలుర జట్టు కోచ్‌గా పిఇటి బొట్టా శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారని మన యానాం బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ సెక్రటరీ కాపగంటి అనురాగ ఆదర్శ శేషసుమన్ తెలియజేశారు. వీరికి శిక్షణను ఇచ్చిన సీనియర్ క్రీడాకారులు రెడ్డి రోవనరేష్, రాయపురెడ్డి విజయలను మరియు క్రీడాకారులు ప్రోత్సహిస్తున్న వీరి తల్లిదండ్రులను, క్లబ్ సభ్యులను మన క్రీడాశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు అభినందించారు.



**భీమునిపట్నం భీమిలి మండలంలో రేషన్ డిపో నెంబర్ 20, 21, విజిలెన్స్ అధికారి పార్థసారథి ఆధ్వర్యంలో భీమిలి రూరల్ ప్రాంతం చేపలుప్పాడ, కె నగరప్పాలెం, నగరప్పాలెం లలో దాడులు జరిగాయి. ఇందులో 20 డిపో మీద కేసు నమోదు చేశారు.**

# చల్లబడిన పెద్దాపురం

పెద్దాపురం : 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో తల్లడిల్లిన పెద్దాపురం పట్టణ ప్రజలు సోమవారం సేద తీరి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోనే అత్యధిక వేడిప్రాంతంగా, పేరు పట్ట పెద్దాపురం, వేసవిలో వేసవి వేడికి తట్టుకోవడం, కష్టతరమైన అంశం అయితే గత రెండురోజులుగా మబ్బులుగా వాతావరణంలో మార్పు వచ్చినప్పటికి, సోమవారం ఉదయం నుండి మబ్బు వాతావరణం, వర్షం వాతావరణంగా మార్పు చెందడంతో...

ప్రజలు ఒక్కసారిగా వేసవి తాపం నుండి సేద తీరి, వర్షం కురుస్తున్నప్పటికి ప్రజలు తమ దినచర్యలు కొనసాగించడం గమనార్హం.

అయితే అత్యంత వేడిప్రాంతంగా ప్రసిద్ధి చెందిన పెద్దాపురం పట్టణాన్ని కొన్ని తీవ్ర రోగాల బాధితులకు ఔషధాలు వాడేవారికి, వేడి వాతావరణం వలన, అనారోగ్యం నుండి ఉపశమనం పొందే వారికి, పెద్దాపురం పట్టణంపై కొంతమంది మక్కువ చూపుతారు.

వారితో ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఈ పట్టణం పట్ల మక్కువ చూపడం గమనించదగిన విషయం.


**PUBLIC NOTICE**

NOTICE IS hereby given, on behalf of our client, that the Original Passport bearing No.Z3333372 issued by Passport Office, Visakhapatnam issued on 04-08-2015 with the date of expiry on 03-08-2025 vide File No. VS1068548728315 of Kumari Uddandarao Priyanka D/o Sri Venkataramana Prasad Uddandarao, has been lost from her custody.

Any person(s) coming into possession of the aforesaid Original Passport and /or any person (s) who is/are having knowledge of the where-about of the Original Passport, are hereby requested to intimate the undersigned forthwith, about the same at the address given below.

Public are warned not to deal with the Original passport and any person receiving or dealing with the said Original Passport would do so at their own risk and responsibility (including Criminal liability) and our client shall not be liable in any manner whatsoever for any loss incurred by such person(s) on account of any such unauthorized dealing. In the event no information is received within two days from date hereof, our client will proceed to take such action including applying to concerned authorities for issue of duplicate copy of the Passport

**M/s. Prasad and Sukumar Associates**
**U.S.V. PRASAD & P. SUKUMAR RAO**, Advocates
D.No. 46-20-81, Dondaparthi Bazaar Road, Visakhapatnam
**Cell : 9866022537**


# అప్పన్నహుండీ లెక్కింపు 1 కోటి 40లక్షల 13వేల ఆదాయం



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు సింహగిరిపై సోమవారం దేవస్థానం అధికారులు చేపట్టారు. భక్తులు 19రోజులుకు గాను కోటి నలభై లక్షల 13వేల రూపాయలు నగదురూపంలో చేకూరగా బంగారం 0.166. 500 గ్రాములు వెండి 20.440.000 కేజీ లు విదేశీ కరెన్సీ యూ ఎస్ 81 డాలర్లు బాంక్ అఫ్ మలేషియా 43అర్ ఎం సింగపూర్ 14 డాలర్లు, సౌదీ అరేబియా 60 రియాద్స్, సెంట్రల్ బ్యాంక్ కువైట్ 10 ధీరమ్స్, యూఏఈ 10 ధీరమ్స్, ఆస్ట్రేలియా 5డాలర్స్ కెనడా 5డాలర్లు చేకూరాయి.

ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఎవరిదైనా ప్రజలు మనసును గెలిచింది సీతారాం



అనకాపల్లి : గెలుపు ఎవరిదైనా ప్రజల మనసును గెలిచింది సీతారాం. గడిచిన ఎన్నికలకు ముందు ఈ పేరు ఒక ప్రభంజనం. ఎందుకంటే కోట్లు ఖర్చు పెట్టి రాజకీయం చేయడం వేరు.. రాజకీయం పక్కన పెట్టి ప్రజల కోసం కోట్లు వెచ్చిం చడం వేరు.. అదే సీతారాం మ్యానరిజం.. సేవా మార్గం అతని నిరంతర ధ్యాస.. ప్రజా సంక్షేమం ఆయన దీక్ష.. అదే ఆయన్ని ప్రజల మనిషిగా నిలబెట్టింది.. ప్రజా సేవ కోసం జనం మధ్యకు వచ్చిన అతడిని జనమే నాయకుడిగా చేసారు. ఎన్నికలు, ఫలితాలు ఇవన్నీ వేరు.. జనం గుండెల్లో నిజమైన నాయకుడిగా ముద్ర వేసుకోవడం వేరు.. సీతారాం సాధించిన విజయం ఆ ముద్ర.. అధికారం కోసం ఏ రోజు ఆయన ఆరాట పడలేదు.. జనంతో సంబంధాల కోసం తపన పడ్డాడు.. జనం ఈ రోజుకీ ఆయనతో అలాగే ఉన్నారు.. ఒక ఎమ్మెల్యే గ్రామాల్లో తిరిగితే మహా అయితే పార్టీ కార్యకర్తలు వస్తారు.. అదే సీతారాం వెళితే జనం వస్తారు.. అది సీతారాం కెపాసిటీ.. అనకాపల్లి నియోజకవర్గానికి పదేళ్లుగా ప్రతిపక్షం లేదు.. ఇప్పుడు కూడా ఉండదనే రాజకీయ విశ్లేషకులు అంచనా.. అదే విశ్లేషకులు ఈ రోజు సీతారాం ప్రతిపక్షంగా నిలబడి పోరాడగలడని ఒకింత నమ్మే స్థాయిలో ప్రజలు అతనికి మద్దతు ఇస్తున్నారు.. అనకాపల్లి ప్రజల సంతోషించాల్సిన విషయం ఏమిటంటే ఓడిపోగానే పారిపోయే నాయకుడు కాకుండా జనం కోసం జనం మధ్యనే ఉండే సీతారాం వంటి నాయకులు దొరకడమేనని సదరు విశ్లేషకులు చర్చించుకోవడం గమనార్హం.

# ఎంపీ సత్యవతిని సత్కరించిన మహిళలు



అనకాపల్లి : ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎంపీగా ఎన్నికైనా అనకా పల్లి పార్లమెంటు సభ్యురాలిగా ఎన్నికైన డాక్టర్ కాండ్రేగుల సత్యవతిని వైసీపీ మహిళా కార్యకర్తలు మంగళవారం ఆమె నివా సంలో ఘనంగా సత్కరించారు. ఆ పార్టీ నాయకురాలు ఏవి రత్న కుమారి ఆధ్వర్యంలో సుమార 50 మంది ఆమెకు పుష్పగుచ్చాలు పండ్లు ఇచ్చి సత్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు అనకాపల్లి తెలి మహిళా ఎంపీ గా ఎంపీగా గెలుపొందిన ఎందుకు ఆమెను అభినం దించారు పార్లమెంట్ పరిధిలో గల గ్రామాల నుంచి అభిమానులు కార్యకర్తలు సచ్చిదానంద ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు కర్రీ వెంకట పద్మ, సరగడం జయ. బుడ్డోడా పద్మ. దోసూరు లక్ష్మి. కర్రీ చిన్నమ్మ. దొడ్డు పద్మ. కోరు కొండ సత్యవతి. తదితరులు పాల్గొన్నారు.

# 5న సబ్బవరంలో వైసీపీ విజయోత్సవ ర్యాలీ
## బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము



సబ్బవరం : 5న సబ్బవరంలో వైసిపి విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయవలసినదిగా వైసిపి నాయకులను, కార్యకర్తలను కోరిన విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము మండల కేంద్రంలో ఉన్న స్థానిక వైసిపి కార్యాలయంలో కార్యకర్తల సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పాల్గొని వైసిపి విజయోత్సవం గురించి నాయకులు కార్యకర్తలతో చర్చించి ఈ నెల 5న విజయోత్సవ ర్యాలీ సబ్బవరంలో జరుగుతుందని విలేకర్లకు తెలిపారు. ఈ ర్యాలీ పాత రోడ్డు నుండి మొదలు కొని జోడు గుళ్ల మీదుగా సబ్బవరం మారుతి కూడలి నుండి సాయి నగరం వరకు జరుగుతుందని వివరించారు. అనంతరం సబ్బవరంలో బహిరంగ సభ జరుగు తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వనం అచ్చెం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు తుంపాల అప్పారావు, కొటాన కోటయ్య, టి.శేఖర్, వడ్డాది అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెడల్స్ సాధించిన పెసాపోలో క్రీడాకారులకు అభినందనలు
## జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని భాస్కర్



విశాఖపట్నం : మే నెలలో 17వతేదీ నుంచి 20వతేదీ వరకు ఏషియన్ ఛాంపియన్‌షిప్ బంగ్లాదేశ్ 'ఢాకా' లో నిర్వహించిన పోటీలలో మన జిల్లాకు చెందిన క్రీడాకారులను జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని భాస్కర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన జిల్లా నుంచి గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఆంధ్రప్రదేశ్‌కి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన క్రీడాకారులను ప్రోత్సహించిన గురువులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. లాలం భాస్కర్ మాట్లాడుతూ...

అంతర్జాతీయ పోటీలలో కూడా రాణించాలని, మన జిల్లా నుండి ఎక్కువ మంది సౌత్ ఏషియన్ ఛాంపియన్‌షిప్‌కి ఎంపిక అవ్వడమే కాక మెడల్స్ సాధించినందుకు క్రీడాకారులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో పెసాపోలో కార్యదర్శి సిహెచ్.నాగే శ్వరరావు, బి.రాజేష్‌బాబు, కె.పైడిరాజు, వి.లక్ష్మికుమారి మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను పరిశీలిస్తున్న గణబాబు



ములగాడ : పారిశ్రామిక ప్రాంతంలో 47వార్డు ఎంఐజీ వుడా కాలనీ నందు సోమవారం నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్టేడియంను సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని ఇప్పటివరకు సగం పనులు పైగా పూర్తి చేశారని అదేవిధంగా అధికారులకు ఎప్పటికప్పుడు స్టేడియం పనుల గురించి తెలుసుకుందామని త్వరలోనే పారిశ్రామిక ప్రాంత ప్రజలకు అందిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు ఏ ఈ మణికుమార్ ఏడుకొండలు చిరంజీవి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు గల చిన్న రామ్మోహన్ నాయుడు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నిలాపు జోగిబాబు లారా తదితరులు పాల్గొన్నారు.

## 4,12,15,22,23,24,26 తేదీలలో
# న్యాయ విజ్ఞాన సదస్సులు

పెద్దాపురం : మండలం లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల(జూన్) 4,12,15,22,23,24,26 తేదీలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ తెలిపారు. ఈనెల 4వతేదీన పెద్దాపురం కోర్టు కాంప్లెక్స్‌లో సాయంత్రం 5 గంటలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తామని, అలాగే 12వ తేదీన ప్రపంచ బాల కార్మిక దినోత్సవం సందర్భంగా అపర్ణ ఎంటర్ ప్రైజెస్‌లో సాయంత్రం 5 గంటలకు, 15వతేదీన ఉదయం 10 గంటలకు పెద్దాపురం సబ్‌జైలులో, 22వతేదీన సాయంత్రం 5 గంటలకు దివిలి గ్రామంలో గల బి.సి బాలుర వసతి గృహం నందు, 23న ఉదయం 11 గంటలకు గండేపల్లి బి.సి బాలుర వసతిగృహం నందు, 24న సాయంత్రం 5 గంటలకు కాట్రావులపల్లి ఎస్.సి బాలుర వసతి గృహం నందు, 26న మధ్యాహ్నం 3 గంటలకు పెద్దాపురం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తామని, ఈ సదస్సులకు సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదను జెఎఫ్‌సి మెజిస్ట్రేట్, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు హాజరవుతారని, ఈ న్యాయ విజ్ఞాన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ కె.రత్నకుమార్ తెలిపారు.

# మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

భీమునిపట్నం : తగరపువలస లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా బండారు ఎల్లాజిరావు, పద్మ (ఎస్.బి.ఐ) మాట్లాడుతూ మేము ఆర్థికంగా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్న సేవ చేయడానికి ఈ మధ్య కాలంలోఅవకాశం కుదరలేదని అన్నారు. తగరపువలస , భీమిలి పరిసర ప్రాంతాల్లో వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ సంస్థ వెంపాడ శ్రీనివాసరెడ్డి తో ఈవిషయం పై ప్రస్తావించగా సేవ చేయడానికి ఏ సమయంలోనైనా మేము సైతం అంటూ అందరికి సేవా దృక్పథం అలవరిచామని చెప్పారు. ఆయనలా సేవచేయడానికి ప్రతీ ఒక్కరికీ ఎంతో ఓపిక ఉండాలని తెలిపారు. ఈ విషయంపై శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎల్లాజిరావు కుటుంబ సభ్యులు, కనకరావు, సురేష్, సూరి, రాంబాబు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ చిత్రంజన్ కతి



సింహాచలం : శ్రీవరాహ లక్ష్మి నరసింహస్వామివారిని సోమవారం ఇన్‌కమ్‌టాక్స్ చీఫ్ కమీషనర్ చిత్రంజన్ కతి ఐఆర్ఎస్ దర్శించు కున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా .బేడా ప్రదిక్షణ కప్ప స్థంబ ఆలింగనం అనంతరం అంత రాలయంలో అర్చకస్వాములు వీరి గోత్ర నామములతో ప్రత్యేక అర్చనలు చేశారు . అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ ఏఈఓఆర్‌వీఎస్ ప్రసాద్ వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

## విద్యాభివృద్ధికి జగన్ తీసుకున్న నిర్ణయాలు హర్షనీయం

భీమునిపట్నం : రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు హర్షించదగ్గవని స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రాజేటి బసవకృష్ణ మూర్తి అన్నారు. భీమిలిలో ఆయన విలేఖరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం విద్యాశాఖ అధికారుల సమావేశంలో జగన్ మంచి నిర్ణయాలు తీసుకున్నారని.వై ఎస్ ఆర్ అక్షయ పాత్ర ద్వారా విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించాలని ఆదేశించడంతో విద్యార్థుల పట్ల జగన్ ఎంత బాధ్యత గా ఉన్నారో తెలుస్తుందని అన్నారు. ప్రతి శనివారం నోబ్యాగ్ డే నిర్ణయం విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడుతుందనీ తెలిపారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సంఖ్య పెంచమని ఆదేశించి ఉత్తమ ముఖ్యమంత్రి గా చారిత్రక నిర్ణయాలు సి.ఎం తీసుకుంటున్నారని బసవ కృష్ణ మూర్తి అన్నారు.

## డంపింగ్ యార్డ్‌లో ఎగిసిపడుతున్న మంటలు పట్టించుకోని సిబ్బంది

యానం : కనకాల పేట మార్గంలో ఉన్న డంపింగ్ యార్డ్ నుండి నిరంతరం వెలువడే మంటలు, రోడ్డు కమ్మే పొగ తో ప్రతి రోజు ఆ పరిసర ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్థానికంగా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్యాల బారిన పడటమే కాకుండా నిత్యం ఆ యార్డ్ నుండి వెలువడే వ్యర్థాల గాలులను పీల్చటం అనారోగ్యాల బారిన పడటం సదా మామూలుగా మారింది ఆదివారం రాత్రి డంపింగ్ యార్డ్ లో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించటంతో చెలరేగిన మంటలు కారణంగా ఆ ప్రాంతమంతా పొగతో కప్పి పోయింది ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురయ్యారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పరిస్థితి నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని పలువురు ఆరోపించారు

## పెన్షన్ లబ్ధిదారులకు మజ్జిగను పంపిణీ చేస్తున్న ఉద్దా భాస్కరరావు

ములగాడ: వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ అ మెజార్టీతో విజయం సాధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెన్షన్లు పెంచిన సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలో 47 పరిధిలోగల హనుమాన్ నగర్ లో సోమవారంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి.ఉద్దా భాస్కర రావు ఆధ్వర్యంలో పెన్షన్ లబ్ధిదారులకు మజ్జిగ పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు కిడ్నీ బాధితులకు పెన్షన్లు పెంచడంతో ఎంతోమంది కళ్ళల్లో ఆనందం చూస్తున్నామనీకృషి పట్టుదల నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# స్విస్‌లో తెలుగింటి ఖాతా!

## -పొట్లూరి రాజామోహన్ రావు పేరు బయటకు

## -భారతీయులకు కొనసాగుతున్న నోటీసులు




న్యూఢిల్లీ: స్విస్ బ్యాంకుల్లో అక్రమ సంపదను దాచుకున్న భారతీయులకు అక్కడి ప్రభుత్వం నుంచి నోటీసులు కొనసాగుతున్నాయి. తాజాగా ఓ తెలుగు వ్యక్తికి ఈ నోటీసు అందడం ఇప్పుడు సంచలనం స ృష్టిస్తున్నది. స్విస్ బ్యాంక్‌లో ఖాతా ఉన్న పొట్లూరి రాజామోహన్ రావు పేరు బయటకు రాగా, ఆయనకు ఈ నోటీసు గత నెల 28న జారీ అయ్యింది. స్విట్జర్లాండ్ ఫెడరల్ ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం రావు పుట్టినతేదీ 1951, జూలై 15గా ఉన్నది. మరే ఇతర వ్యక్తిగత వివరాలు తెలియకపోయినప్పటికీ.. టెలికం వ్యాపారంతోపాటు దక్షిణాది రాష్ట్రాల్లో పలు వ్యాపారాలను రావు నిర్వర్తిస్తున్నట్లు స్విస్ అధికారులు చెబుతున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగున ఉన్న కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఎవరా? అన్న ఆరా మొదలైంది.

**రాబోయే రోజుల్లో మరిన్ని..**

గత నెల 21న ఏకంగా 11 మంది భారతీయులకు ఈ నోటీసులను స్విస్ పంపించిన విషయం తెలిసిందే. ఇప్పటిదాకా 14 మంది భారతీయ స్విస్ ఖాతాదారులకి ఈ నోటీసులు అందగా, రాబోయే రోజుల్లో చాలా మందికి నోటీసులు వస్తాయని అధికారులు చెబుతుండటం గమనార్హం. వ్యక్తిగత ఖాతాలతోపాటు సంస్థాగత ఖాతాలకూ ఈ నోటీసులు పెద్ద ఎత్తున అందుతున్నాయి. మార్చి, ఏప్రిల్ నెలల్లో ముంబైకి చెందిన జియోడెసిక్ లిమిటెడ్, దాని ముగ్గురు డైరెక్టర్లు ప్రశాంత్ శరద్ ములేకర్, పంకజ్‌కుమార్ ఓంకార్ శ్రీవాత్సవ, కిరణ్ కులకర్ణిలకు నోటీసులు అందాయి. అలాగే చెన్నైకి చెందిన ఆది ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఈ జాబితాలో ఉన్నది. ఇప్పటికే ఈ సంస్థపై ఆర్థిక అక్రమ లావాదేవీలు, మనీ లాండరింగ్ కేసు విచారణలు జరుగుతున్నాయి.

**నోటీసుల అంతరార్థం..**

తమ దేశ బ్యాంకుల్లో ఖాతాలున్న భారతీయుల సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వంతో పంచుకుంటున్న స్విట్జర్లాండ్ సర్కారు.. ఆ సమాచారం రహస్యంగానే ఉండాలంటే దాన్ని సమర్థించే వివరాలతో అర్జీ పెట్టుకోవాలని ఖాతాదారులకు ఈ నోటీసులను పంపుతున్నది. ఇలా మార్చి నుంచి కనీసం 28 నోటీసులను పంపింది. ఇటీవలికాలంలో వీటి పంపిణీని పెంచేసింది కూడా. ఈ క్రమంలోనే మే నెలలో ఒక్కరోజే 11 మందికి ఇచ్చింది. సదరు నోటీసుల్లో వీరి పేర్లను సూక్ష్మ రూపంలో పేర్కొంటూ వివరాలను కోరుతున్నది. పుట్టిన తేదీలనూ పెడుతుండగా, ఇప్పటిదాకా ఆరుగురికి మాత్రం పేర్లతో నోటీసులనిచ్చింది. వారిలో 1949 మేలో జన్మించిన క ృష్ణ భగవాన్ రాంచంద్, 1972 సెప్టెంబర్‌లో పుట్టిన కల్పేశ్ హర్షద్ కినారివాలా ఉన్నారు. అలాగే రతన్ సింగ్ చౌధరి, కుల్దీప్ సింగ్ ధింగ్రా, అనిల్ భరద్వాజ్‌లున్నారు.

కాగా, 30 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని, లేనిపక్షంలో ఖాతాల వివరాలు భారత ప్రభుత్వానికి ఇచ్చేస్తామని స్విస్ ప్రభుత్వం ఆ నోటీసుల్లో హెచ్చరించింది. అయితే రావుకి 10 రోజుల సమయమే ఇవ్వడం గమనార్హం. నల్లధనం వెలికితీతలో భాగంగా పన్ను ఎగవేతదారులకు స్వర్గధామాలైన దేశాలతో కేంద్రంలోని మోదీ సర్కారు సమాచార మార్పిడి ఒప్పందాలను చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్విస్ ప్రభుత్వం నుంచి సమాచారాన్ని పొందుతున్నది. అయితే తమ బ్యాంకింగ్ వ్యవస్థ రక్షణార్థం ఖాతాదారుల సమ్మతితోనే ఈ సమాచార మార్పిడికి స్విస్ సర్కారు సిద్ధపడుతున్నది.

## గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



సింథియా: గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. సోమవారం జీవీయంసీ 46వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. నమోదుకాని దూరప్రాంత గర్భిణీ స్త్రీలకు ఆయన పౌష్టికాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తలు, వైద్యసేవలు పొందాలని సూచించారు. లేకపోతే బిడ్డకు తల్లికీ కూడా ఇబ్బందులు ఎదురౌవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా నాయకలు తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియం నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గణబాబు



సింథియా: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 47వ వార్డు శ్రీహరిపురం యం.ఐ.జి లో శరవేగంగా జరుగుతున్న ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులను పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు పరిశీలించారు. సోమవారం ఆయన స్వయంగా ప్రతీ విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులను త్వరతిగతిన అందుబాటులోనికి తేవాలని ఆదేశించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకోస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట జీవీయంసీ అధికారులు ఏడుకొండలు, ఇతర విభాగాధికారులు, జీవీయంసీ సిబ్బంది, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన శారదా పీఠాధిపతి



కాకినాడ : ఈనెల 15,16,17 తేదీలలో విజయవాడలోని కృష్ణానదీ తీరాన నిర్వహిస్తున్న శారదా పీఠ ఉత్తరాధికారి శిష్య సన్యాసాశ్రమ కార్యక్రమానికి సంబంధించి రాయవరపు ప్రభాకరరావు బృదం సమకూర్చిన ఆహ్వాన పత్రిక,పోస్టర్,బ్యానర్‌లను శ్రీశ్రీశ్రీ స్వరూపానంద్రేంద్ర స్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ పీఠానికి సేవచేయడం అదృష్టమని ,పీఠం తమ సేవలను గుర్తించుకొంటుందని రాయవరపు ప్రభాకరరావు, రెబ్బాప్రగడభాస్కర సత్యనారాయణలను ఆశీర్వందించి అనుగ్రహ భాషణం చేసారు.

### విద్యారంగ విషయంలో

## వై.యస్. జగన్ నిర్ణయాలు చారిత్రాత్మకం

### - వై.యస్.ఆర్.ఎస్.యు.



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గారు విద్యారంగ విషయంలో తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బి. కాంతారావు అన్నారు. 44వేల స్కూళ్ళలో ఇంగ్లీష్ మీడయం ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తున్నాం. అదే విధంగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యత పెంచడానికి ప్రయత్నిస్తుండటాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నాము. రేషనలైజేషన్ పేరుతో చంద్రబాబు మూసివేసిన ప్రభుత్వ స్కూళ్ళను రీ ఓపెన్ చేయమనడాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నాము.

వై.యస్. జగన్ మోహన్‌రెడ్డి గారి సాదర స్వాగతం:-

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ఎన్నికై మొట్టమొదటి సారిగా విశాఖపట్నం విచ్చేయుచున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం సాదర స్వాగతం పలుకుతుంది. జిల్లాలోని విద్యార్థులంతా విశాఖపట్నం ఎయిర్‌పోర్టు తేది.04-06-2019న ఉదయం 9 గం॥లకు తరలి రావలని వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బి.కాంతారావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం రాష్ట్రకార్యదర్శి ఎమ్.కళ్యాణ్, విద్యార్థినాయకులు బి.భుజంగరావు, నవీన్, భరత్, త్రినాథ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

### ఎంపీ విజయసాయిరెడ్డికి సన్మానం



విశాఖపట్నం: రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం రాత్రి ఆయన నివాసంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గం విజయసాయిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు జర్నలిస్టుల సమస్యలను ఆయన వద్ద ప్రస్తావించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇండ్లుతో పాటు, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద భీమా పాలసీ వంటి కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరారు. ఇదే సమయంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం చేపడుతున్న కార్యక్రమాలను విజయసాయిరెడ్డి అభినందించారు. తప్పకుండా వీజెఎఫ్ వినతులను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆర్కె.నాగరాజ్ పట్నాయక్, కార్యవర్గ సభ్యులు గిరిబాబు, దివాకర్, ఈశ్వరరావు, వరలక్ష్మి తదితరులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డిని కార్యవర్గం ఘనంగా సత్కరించింది.

## పీజీ పరీక్ష ఫలితాలు విడుదల

*బార్ కోడింగ్ విధానంతో ఫలితాలు వేగవంతం*



ఆంధ్రవిశ్వవిద్యాలయం : నూతనంగా ప్రవేశ పెట్టిని ఓఎంఆర్‌తో కూడిన జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు క్యాంపస్ విద్యార్థుల పీజీ పరీక్ష ఫలితాలను సోమవారం ఉదయం విడుదల చేశారు. పరీక్షలు ముగిసిన 29 రోజుల్లోనే ఫలితాలను విడుదల చేయడం సాధ్యపడిందన్నారు. నూతన విధానం ఫలితంగా ఫలితాలు విడుదల నిర్ణీత సమయంలో పూర్తవుతుందన్నారు. భవిష్యత్తులో ఈ ఓఎంఆర్‌తో కూడిన జవాబు పత్రాలను వర్సిటీ అనుబంధ కళాశాలలకు, డిగ్రీ, పీజీ కోర్సులకు అమలు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా పరీక్షలు ముగిసిన నెల రోజులలోగా ఫలితాలు ఖచ్చితంగా అందించడం సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, పీజీ పరీక్షల డీన్ ఆచార్య ఎం.జగన్నాధ రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు నైపుణ్యాభివృద్ధి కోర్సులకు శ్రీకారం

### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా యువతకు ఉపాధిని కల్పించే కోర్సులను నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం ఉదయం ఏయూ, ఏపిఎస్ఎస్‌డిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్సిటీ నుంచి ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ, ఫిట్‌నెట్ ట్రైనర్, ఫారిజన్ లాంగ్వేజెస్ కోర్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు.మూడు నెలల కాలవ్యవధి కలిగిన ఈకోర్సుల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని ఏపిఎస్ఎస్‌డిసి అందించనుంది. కోర్సుల రూపకల్పన, తరగతుల నిర్వహణ, శిక్షణ అంశాలను ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ఏపిఎస్ఎస్‌డిసి అసోసియేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ -సీమెన్స్ ఏ.రవి కుమార్, క్రీడా విభాగాధిపతి ఆచార్య విజయమోహన్, విద్యార్థి వ్యవహారాల డీన్ జి.సుధాకర్, ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పర్వతారోహకుల మృతదేహాలు గుర్తింపు

న్యూఢిల్లీ: హిమాలయ పర్వత ప్రాంతంలోని నందేదేవి పర్వతాన్ని అధిరోహించేందుకు వెళ్లి జాడతెలియకుండా పోయిన 8 మంది పర్వతారోహకుల కోసం గాలిస్తున్న ఎయిర్‌ఫోర్స్ బృందాలు సోమవారంనాడు ఐదు మృతదేహాలను కనుగొన్నాయి. బ్రిటన్‌కు చెందిన నలుగురు, అమెరికాకు చెందిన ఇద్దరు, ఆస్ట్రేలియా, ఇండియా నుంచి ఒక్కొక్కరు చొప్పున పర్వతారోహకులు గత శుక్రవారం పర్వతారోహణ ప్రారంభించారు. అయితే, శనివారం వీరు బేస్ క్యాంప్‌కు చేరుకోకపోవడంతో ఆందోళన మొదలైంది. సమాచారం అందుకున్న వెంటనే భారత వాయుసేనకు చెందిన రెండు హెలికాప్టర్లు రంగంలోకి దిగి గాలింపు మొదలుపెట్టాయి. ఆదివారంనాడు మార్క్ థామస్ అనే పర్వతారోహకుడి సహా ముగ్గురిని గాలింపు బృందాలు కాపాడాయి. తక్కిన వారి కోసం జరుపుతున్న చర్యలో భాగంగా మార్క్ థామస్ సైతం ఐఏఎఫ్ హెలికాప్టర్లో వెళ్లారు. తాను ఎక్కడైతే సహాయక బృందాలకు దొరికాడో అదే ప్రాంతంలో థామస్ ఫోటోలను తీయడంతో ఆ ఫోటోలను నిశితంగా పరిశీలించడంతో ఐదు మృతదేహాల జాడ తెలిసినట్టు చెబుతున్నారు. ఆ ప్రకారం శుక్రవారం రాత్రి ఇదే ప్రాంతంలో మొత్తం ఎనిమిది మంది చిక్కుకున్నట్టు గాలింపు బృందం అవగాహనకు వచ్చింది. ప్రస్తుతం, మంచులో కూరుకుపోయిన మృతదేహాలను వెలిగి తీసేందుకు ఐఏఎఫ్, సహాయక బృందాలు సన్నాహాలు చేస్తున్నాయి.

## సరకుల నాణ్యతా పరిశీలన ఏడిఎం కాళేశ్వరరావు



పెదవాల్తేరు : రైతు బజారులో సరకుల నాణ్యత మెరుగుపరచాలని రైతులకు ఏడిఎఇ కాళేశ్వరరావు సూచిం చారు. సోమవారం స్థానిక పెదవాల్తేరు రైతు బజారును ఆయన సందర్శించారు. ముందుగా రైతు బజారులో కూరగాయలు అమ్ముతున్న స్టాళ్ళ వద్దకు చేరుకుని రైతులు తెచ్చిన కూరగాయలను పరిశీలించారు. కొన్ని సరకులు పాతవి ఉండడం గమనించి వినియోగదారుల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు కొత్తవి, మంచి నాణ్యత గలిగిన సరుకులు తెచ్చి విక్రయించాలని రైతులకు తెలియజేశారు. ఈయన వెంట ఈఓ నలమహారాజు, సహాయక అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూదం కేసులో ఎఆర్ కానిస్టేబులు సస్పెన్షన్

### జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్

విజయనగరం: ఇటీవల బొండపల్లి మండలం కెరటాం గ్రామంలో జూదం ఆడుతూ దొరికిన ఎఆర్ కానిస్టేబులుకె. వాసుదేవరావును విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఉత్తర్వులు జారీ చేసారు. గత నెల 28వతేదీన బొండపల్లి మండలం కెరటాం గ్రామంలో ఉన్న వర్మరాజు గెస్టు హౌస్‌లో జూదం ఆడుతుండగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు వచ్చిన సమాచారంపై బొండపల్లి పోలీసులు పేకాడ ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని, వారి నుండి రూ॥1,24,640/-లనగదును స్వాధీనపర్చుకొని, కోర్టుకు అప్పగించినారు.

ఈ కేసులో ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబులు కె. వాసుదేవరావు కూడా ఉన్నారని బొండపల్లి ఎస్ఐ సాగి కృష్ణవర్మ జిల్లా ఎస్పీకి నివేదిక పంపడంతో, ఎఆర్ కానిస్టేబులు కె. వాసుదేవరావును విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేసారు. పోలీసుశాఖలో ఎవరైనా క్రమశిక్షణ ఉల్లంఘిస్తే సహించేది లేదని, ఎంతటి వారైనా వారిపై క్రమ శిక్షణా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ హెచ్చరించారు.

## 6న సీతారామకళ్యాణం

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 6వ తేదీన సీతారామకళ్యాణం జరుగనుందని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని 6వ తేదీ గురువారం ఉదయం 7 గంటలకు స్నపనము, పంచామృతాభిషేకాలు, 10 గంటలకు సీతారామకళ్యాణం జరుగుతుందని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది,తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ప్రకటనలో కోరారు.

## 49వ వార్డులో అర్హులకు పింఛన్ల పంపిణీ

సింథియా: జీవీయంసీ 49వ వార్డు ప్రకాశ్‌నగర్ ప్రాంతం శివరామకృష్ణ ఆలయంలో ఈ నెల వృద్ధులు, వితంతువులు తదితర అర్హులైనవారికి పింఛన్లను పంపిణీ చేసారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అద్యక్షుడు పిలకరాము పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్లును 2వేల నుంచి 2250 పెంచారని, దపదపాలుగా పెంచుకుంటూ రూ.3వేల పింఛను అందిస్తారని అన్నారు. తెదేపా నాయకులు అర్థం లేని పెలాపన చేస్తున్నారని విమర్శించారు. నవరత్నాలను అమలు చేసి దేశంలో ఏపీని ఉత్తమ రాష్ట్రంగా వైయస్ జగన్ తీర్చిదిద్దుతాడని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పీలా అనంత్‌కుమార్, భీశెట్టి గణేష్, ఆడారి నాగరాజ్, రవి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్వత కు అభినందనలు తెలియజేసిన గ్రామీణ వైద్యులు



అన్నవరం...... తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ ను ప్రత్తిపాడు నియోజకవర్గం గ్రామీణ వైద్యులు సోమవారం ఆయన స్వగృహము వద్ద మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత గ్రామీణ వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు,బిహెచ్ ఎంపిఏ జిల్లా జాయింట్ సెక్రటరీ,కాకినాడ పార్లమెంటరీ వైసీపీ ఎస్సీ సెల్ సెక్రటరీ వై.సత్యనారాయణ (వైయస్ఆర్),జిల్లా కోశాధికారి అంద్ర.ప్రసాద్,బి.రామకృష్ణ,షేక్ ఆషిక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో శుభ్రతపై శ్రద్ధపెట్టండి

### : లోక్‌సత్తా వినతి



విజయనగరం:జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 2వేల854 ఉన్నాయని దాదాపుగా అన్ని పాఠశాలల్లో కనీస సదుపాయాలు లేవు సరికదా శుచి-శుభ్రత లేకుండా ఉన్నా యని లోక్‌సత్తా నాయకులు సోమవారం జిల్లా జాయింట్‌కు వినతి పత్రం ఇచ్చారు. ప్రాథిమిక, ప్రాథిమికోన్నత పాఠశాలల్లో , హైస్కూళ్ళల్లో ఈ దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నుండి నాయకులు కొన్ని మండలాలు ప్టణప్రాంతాల్లో పాఠశాలలను పరిశీలించామని తెలిపారు. మరుగుదొడ్లు, సరైన మంచినీరు, ఇతర మౌళిక సదుపాయాలు లేవని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖకు తెలియపర్చగా నిధులు లేవని చెబుతున్నారని పార్టీ తెలిపింది. వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఈనెల 12వ తదేఈ పాఠశాలలు తెరిచే సమయానికి ఆ సమస్యలు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వెంకటరమణారెడ్డికి సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తత్రాజు రాజారావు, పి.ఎల్.ఎన్.రాజు, పాలుపర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆజిమాబాద్ సున్నీజమా మసీదులో ఇఫ్తార్ విందు



పెదగంట్యాడ: రంజాన్ సంధర్భంగా ఆజిమాబాద్ సున్నీజమా మసీదులో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. సోమవారం నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పోరేటర్ మహ్మద్‌రఫీ పాల్గొని మాట్లాడుతూ రంజాన్ మాసంమంతా ముస్లీ&ం సోదరులు, సోదరీమణులు ఉపవాసదీక్షలు అత్యంత భక్తితో నిర్వహిస్తారని, అలాగే ఉన్నవారు పేదవారికి డబ్బులు పంపిణీ చేస్తారని అన్నారు. రంజాన్ పండుగ సర్వమత సమైక్యతను చాటుతుందని అన్నారు. ఈ పండుగలో అన్ని మతాలువారు స్వచ్ఛందంగా పాల్గొని తమ భక్తిని చాటుతూ ప్రతీ ఒక్కరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటారాని అన్నారు. ముస్లీ సోదరులకు, సోధరీమణులకు, సర్వమతాలకు చెందిన పలువురికి రంజాన్

శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్ ఆజీమ్, ఇసాక్, మదీనవలి, మోతి, భాషా, అన్సర్‌వలీ, యత్ కమీటీలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీశ్రీశ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



అన్నవరం : తూ.గో.జిల్లా పవిత్ర పుణ్య క్షేత్రం అన్నవరం గ్రామంలోని గ్రామ దేవతగా కొలువైఉన్న శ్రీ నెరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు కనుల పండుగగా జరిగాయి. వైశాఖ బహుళ అమావాస్య ని పురస్కరించుకుని శ్రీ నెరేళ్ళమ్మ వారికి దేవస్థానం ఘనంగా జాతర మహోత్సవాలు నిర్వహించారు. జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ నిరాజన మంత్ర పుష్పములు గావించారు.అనంతరం గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి వివిధ రకాల వస్త్రధారణలు ఆభరణాలు సుగంధ భరితనైన పుష్పములతో అమ్మవారి విగ్రహాన్ని కనుల పండుగగా అలంకరించారు. సోమవారం ఉద యం నుండి అమ్మవారిని అన్నవరం పరిసర ప్రాంతాల నుండి అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. వచ్చిన భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేల ఆలయ కమిటీ సభ్యులు,దేవస్థానం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ ప్రాంతంలో రహదారి పై వాహనాలకు అంతరాయం కలగకుండా ఉండేల అన్నవరం ఎస్.ఐ రావూరి. మురళీమోహన్ తగు చర్యలు చేపట్టారు. అమ్మవారిని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ దర్శించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, నేల వేషాలతో గ్రామ ఉత్సవము అత్యంత వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు ఘన స్వాగతం పలికేందుకు తరలిరావాలి



గాజువాక: ఏపీ నూతన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విశాఖ విచ్చేయు సంధర్భంగా విశాఖ ఎయిర్ పోర్టుకు గాజువాక శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని జగన్‌కు ఘనస్వాగతం పలకాలని గాజువాక వైకాపా యువనాయకులు తిప్పల దేవన్ పిలపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యనేతలు, కార్యకర్తల నుద్ధేశించి దేవన్ మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు విశాఖ ఏయిర్ పోర్టులో ఘనంగా స్వాగతం పలకాలని కోరారు. శారాదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందస్వామివారి ఆశిస్సులకోసం జగన్ విశాఖ వస్తున్నారని అన్నారు. కొంతమంది టిడిపి నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతూ తున్నారని ఫింఛను 2వేల నుంచి మూడు వేలకు దపదపాలుగా పెంచుతామని మేనిఫేస్టోలో ఈ అంశం పొందిపర్చి వుందని, అది తెలియని తెదేపా నాయకులు అర్ధంలేని పేలాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుపరిపాల ననందించి ప్రజల మెప్పును జగన్ పొందడం తథ్యమని, ఏపీని దేశంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చుదిద్దడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకలు దొడ్డిరమణ, మర్డపూడి పరదేశి, పి.రాజా, కటికల కల్పన, వెంపాడ అప్పారావు, డి.వి.వెంకటరఅప్పారావు, సంపంగి ఈశ్వరరావు, ధర్మాల శ్రీను, నక్కారమణ, యువశ్రీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలలో భాగంగా వృద్ధులకు పింఛను పంపిణీ



37వ వార్డులో సోమవారం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశ పెట్టిన నవరత్నాలలో వృద్ధుల పెన్షన్ 2000 నుండి 2250కి పెంపు, వికలాంగుల పెన్షన్ 2000 నుండి 3000కి పెంపు, కిడ్నీ రోగులకు పెన్షన్ 3500 నుండి 10,000 కు పెంపును ఉత్తర నియోజకవర్గ ఇంచార్జి కె.కె రాజు ఆదేశాలు మేరకు ఇందిరానగర్ కమ్యూనిటీ భవనంలో పెన్షన్ కార్యక్రమంలో అధికారులు సహకారంతో వార్డ్ అధ్యక్షులు బొడ్డేటి నాగు, పార్లమెంట్ విభాగం ముఖ్య కార్యదర్శి కొరిబిల్లి విజయ్ , అప్పారావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## శారదా పీఠాన్ని సందర్శించిన భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ రావు



విజయవాడ : నుండి విశాఖ చేరుకున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి)కు విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో బీమిలి వైకాపా నేతలు ఘనంగా స్వాగతం పలికారు .అనంతరం ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరి నేరుగా చిన్నముసిడివాడ లో ఉన్న శారదాపీఠాన్ని సందర్శించారు. ఏంది. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ ని కలుసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. శారదా పీఠం కిలా సాంగ్అనంతపురం ప్రాంగణం లో వెళ్లి పవన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నేపథ్యంలో స్వరూపానందేంద్ర స్వామిజీ ఆశీస్సులు అందించాలని కోరారు. స్వామీజీ ఆశీర్వాద0 ప్రజలందరకి ఆయురారో గ్యాలతో ఉండేలా స్వామీజీ పూజలు నిర్వహిం చాలని కోరారు.

## కళాభారతిలో కందుకూరి శతవర్ధంతి సమ్మేళనం

విజయనగరంః కందుకూరి వీరేశలింగం శతవర్ధంతి సమ్మేళనంను పలు సాహిత్య, కళా, సాంస్కృతిక, ప్రజాసంస్థలు ఆధ్వర్యంలో తేది 5-6-2019న కళాభారతిలో భారీగా నిర్వహించతలపెట్టాయి. ఉదయం 10 గంటలకు సాహిత్య కార్యక్రమాలతో ప్రారంభమై కళా ప్రదర్శనలతో రాత్రి 8 గంటలకు ముగుస్తాయి.

ప్రఖ్యాత సాహితీవేత్త, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఛైర్మెన్ పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కీలకోపన్యాసం చేస్తారు. ఇందులో గంటేడ గౌరినాయుడు, ఆచార్య మేడిపల్లి రవికుమార్, ఆచార్య చందు సుబ్బారావు, ఆచార్య వెలమల సిమ్మన్న, అట్టాడ అప్పలనాయుడు, నల్లిధర్మారావు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి తదితరులు కందుకూరి సాహిత్యంపై ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ శ్రీమతి జె.సృజన, అతిథులుగా ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, మహిళా శిశు సంక్షేమ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి వై.సునంద, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి శ్రీమతి డి.శాంతలక్ష్మిలు హాజరవుతారు.

సా॥ 5 గంటల నుండి కందుకూరి, వేమన, గురజాడ సమాజ అభ్యున్నతి చేసిన కృషిని వివరిస్తూ కళాకారులు రూపకాలను ప్రదర్శిస్తారు.

5న జరిగే కార్యక్రమానికి సాహితీవేత్తలు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ ప్రెస్‌మీట్‌లో కందుకూరి శతవర్ధంతి నిర్వహణ కమిటీ కన్వీనర్ బి.ప్రభావతి, ఐద్వా నాయకులు వై.సత్యవతి, ఆర్.ఎన్.మాధవి, సాహితీస్రవంతి అధ్యక్షులు ఎ.వి.రమణారావు, ప్రజానాట్యమండలి కార్యదర్శి జి.రమణ, విద్యా వికాసవేదిక కన్వీనర్ అంబేద్కర్, యుటిఎఫ్ నాయకులు వైఆర్‌కె ప్రసాద్, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ కోఆర్డనేటర్ ఎం.వి.సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మురళీమోహన్‌ను పరామర్శించిన చంద్రబాబు

రాజమహేంద్రవరం: సినీ నటుడు, రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మురళీమోహన్‌ను.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సోమవారం కలిశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మురళీమోహన్‌కు ఇటీవల వెన్నెముకకు శస్త్రచికిత్స జరిగింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌తో కలిసి మురళీమోహన్ నివాసానికి వెళ్లారు. ఆయన్ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అవినీతిరహిత పాలన అందిస్తా




విశాఖపట్నం, : ప్రజల అత్యధిక 29,374) మెజార్టీతో గెలిపించిన వారి నమ్మకాన్ని ఒముచేయకుండా ఒక పైసాకూడా అవినీతికి పాల్పడకుండా ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరం నిర్వహిస్తుతున్న మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో సోమవారం అదీవ్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 50శాతం ప్రజలు వైసీపీకి ఓటు వేసి 151సీట్లు ఇవ్వడం సామాన్యవిషయం కాదన్నారు. ఎన్నికల ఫలితాల్లో ఏవిధంగా విజయం సాధించారో అదేవిధంగా మరో 6నెలల్లో ముఖ్యమంత్రి అంటే ఈ విధంగా వుండాలి అనేలా నాయకత్వం చేయనున్నారని వెల్లడించారు. ఇటీవల జరిగిన సీఎల్పీ సమావేశాల్లో సొంతపార్టీ నాయకులైనా అవినీతికి పాల్పడితే వెనకగడుగు వేసే ప్రసక్తి లేదని జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో తాను పాదయాత్ర, గడపగడపకు కార్యక్రమంలో ప్రజలకిచ్చిన హామీలు తూచతప్పకుండా నెరవేరుస్తానన్నారు. సింహచలం పంచగ్రామాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం టీడీపీ ఎన్నికలు సమీపిస్తుండంతో దొంగజీవోలు ఇచ్చి ప్రజలను మచ్చి పెట్టారన్నారు. ఈసమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి ఆయన సహకారంతో కోర్టులో కేసులు వేసిన పీఠాధిపతులుతో మాట్లాడి సింహచలం భూ సమస్యను పరిష్కరించేదిశగా కృషి చేయనున్నట్లు చెప్పారు. ఎన్టీపీసీ, ఫార్మాసిటీ పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యం వలన అక్కడ మత్యకారులు అనారోగ్యంతో తెచ్చుకోవడంతోపాటు, ఉపాధికోల్పోయినప్పటికి ఉద్యోగాలు ఇస్తామని టీడీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు కాలుష్యకోరల్లో చిక్కుకున్న తాటి, తదితర గ్రామాల ప్రజలను తరలించి, నివాసంతో పాటు స్థానికంగా 5 శాతం ఉద్యోగావకాశాలు మెరుగుపరుసస్తానని వెల్లడించారు. ఆక్రమణకు గురైనా సెంట్ భూమిని కూడా వదలకుండా తిరిగి ప్రభుత్వానికి, పేదలకు అందిస్తామన్నారు. ముందుగా వీజేఎఫ్ పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే ప్రదీప్రాక్రు పుష్పగుచ్ఛం అందజేసి, లాలుచాపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో వీఎస్ కార్యదర్శి శోడిశెట్టి దుర్గారావు, ఉపాధ్యక్షుడు నాగరాజు పట్నాయక్, సంయుక్త కార్యదర్శి దాడి రవికుమార్, దివాకర్, ఎంఎస్ఆర్ ప్రసాద్. ఈరోతి ఈశ్వరరావు. దొంగా గిరి, పిఎన్ మూర్తి, గయాజ్, విడిరాజు, తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోదీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

## సామాజిక వేత్త సనపల రవీంద్ర భరత్



విశాఖ సిటీః ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన మాట నరేంద్ర మోడీ నిలబెట్టుకోవాలని ప్రముఖ సంఘసేవకులు, సామాజిక వేత్త సనపల రవీంద్ర భరత్ డిమాండ్ చేశారు.

పాతనగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం గతంలో కూడా బీచ్ రోడ్డులో మండుటెండలో ఒకరోజు అంతా నిలబడి నిరసన తెలిపామని అన్నార. విభజన అనంతరం రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల ఊబిలో నెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేక హోదా రాష్ట్రానికి అమలు చేసినట్లయితే కాస్త అయిన అభివ ృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వం ప్యాకేజీలుతో ప్రజల్ని మభ్య పెట్టారు. ఇప్పుడు పరిస్థితి దానికి భిన్నంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మొదట నుండి ప్రత్యేక హోదాపై కట్టుబడి వున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వారంలో ప్రధాని తిరుపతి పర్యటనలో ఈ అంశం మీద ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొడిపల్లి శివకుమార్, బర్రి రవి తేజ, రాయితీ సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడానికి ముందుంటా

## డిఎస్పీ ప్రసాద్



అనకాపల్లిః ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని అనకాపల్లి డిఎస్పీ ప్రసాదరావు అన్నారు.

కోడూరు పంచాయితీ శివారు గొల్లపేట గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన, శంకర్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలను పెద్ద ఎత్తున కొనియాడారు. అలాగే శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి కళ్లజోళ్లు కొనుగోలు చేయడానికి అసరమైన పూర్తి ఖర్చును డిఎస్పీ ప్రసాద్ భరిస్తానని అందుకు ముందుగా తనవంతు సహాయంగా ఐదు వేలు రూపాయలు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.

డిఎస్పీ ఉదారత పట్ల గ్రామస్తులు తమ అభినందనలు వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు ఎ. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక అంశాలపై ప్రత్యేక దృషి పెట్టండి:

## కేంద్ర అదనపు కార్యదర్శి అరుణ్ బరోక



విజయనగరం: యాస్పిరేషన్ జిల్లాలో ఎంపికచేసిన హెల్త్ అండ్ న్యూట్రిషన్ , వ్యవసాయం, త్రాగునీరు, పారిశుధ్యం, నైపుణ్యాభివృద్ధి, కనీస మౌళిక సదుపాయాల కల్పన తదితర అంశాలను మెరుగుపరిచే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణ శాఖ కేంద్ర అదనపు కార్యదర్శి అరుణ్ బరోక జిల్లా కలెక్టర్లను సూచించారు. సోమవారం ఢిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విజయనగరం జిల్లాకు ప్రబరీ అధికారిగా పశుసంవర్ధక వాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీని నియమించామని, వారి సహాయ సహకారాలతో ఎంపిక చేసిన అంశాలలో ఉత్తమ సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. దేశంలో వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధి పెంచే దిశగా విజయనగరం జిల్లా పోటీపడుతున్నాదని పలు సంస్కరణలు చేపట్టి అవార్డులు దక్కించుకుందని జిల్లా జాయింవట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి కేంద్ర అధికారికి వివరించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో పని ఒత్తిడి వల్ల స్కోరు 79 నుంచి 78.98 తగ్గిందని తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ నుంచి ప్రబరీ అధికారి బాలాజీ, జిల్లా నుండి జె.సితో పాటుగా సిఇఓ జె.విజయలక్ష్మి,డిఎంఅండ్హెచ్ఓ డా.విజయలక్ష్మి, డా.ఉషశ్రీ, డ్వామా, గృహనిర్మాణ,తదితర సంబందిత శాఖల అదికారులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డికి ఘనస్వాగతం



విశాఖ సిటీః రాష్ట్ర ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సోమవారం విశాఖ వచ్చారు.

ఈ సందర్భంగా ఆయనకు విశాఖ విమానాశ్రయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు ఘనస్వాగతం పలికారు. తాజా ఎన్నికల ఫలితాల్లో ఘనవిజయం సాధించి, ముఖ్యమంత్రి హోదాలో వైయస్ జగన్ మంగళవారం విశాఖలో తొలి పర్యటనకు రానున్న విషయం తెలిసిందే. శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతిని కలిసి ఆశీస్సులందుకోనున్నారు. సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఈరోజు విజయసాయిరెడ్డి విశాఖ వచ్చారు. ఆయనకు స్వాగతం పలికినవారిలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పార్టీ అధికార ప్రతినిధి పక్కి దివాకర పార్టీ నేతలు, అభిమానులు ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్‌ను కలిసిన వీ టీమ్ చైర్మన్ వీరుమామ




విశాఖ సిటీః ఇటీవల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అన్నం రెడ్డి అదీప్ రాజ్‌ను వీటీమ్ చైర్మన్ వీరుమామ కలిశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజల్లోనే ఉంటూ ఎంతో కృషి చేసిన యువ నాయకుడు అదీప్ రాజ్ తనకు మంచి మిత్రులని, తన విజయంతో యువకులకు ఎంతో మంచి జరుగుతుందని ,అలాగే వివేకానంద రథ యాత్ర విశాఖలో జరిగినప్పుడు అదీప్ మంచి సహకారం అందించారని వీరుమామ కొనియాడారు.

# బ్యాంకుల్లో మోసాల విలువ రూ.71,500కోట్లు

దిల్లీ: బ్యాంకింగ్ రంగంలో మోసాలు నానాటికీ గుట్టలు గుట్టలుగా పెరుగుతున్నాయి. ఒకప్పుడు వందల కోట్లలో ఉండే మోసాల విలువ ఇప్పుడు వేలు, పదివేల కోట్ల రూపాయిలకు చేరింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో కమర్షియల్ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వెలుగుచూసిన మోసాల విలువ రూ. 71,500కోట్లుగా ఉందని రిజర్వ్ బ్యాంక్ ఇండియా తాజాగా వెల్లడించింది.

గత ఆర్థిక సంవత్సరంలో కమర్షియల్ బ్యాంకులు, ఆర్థిక సంస్థల ద్వారా 6,801 కేసులు నమోదయ్యాయి. వీటి విలువ రూ. 71,542. 93కోట్లు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 5,916 కేసులు నమోదవగా.. వాటి విలువ రూ. 41,167.03 కోట్లుగా ఉంది అని సహచట్టం ద్వారా దాఖలైన దరఖాస్తుకు ఆర్‌బీఐ సమాధానమిచ్చింది. గత 11 ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం 53,334 బ్యాంకు మోసాల కేసులు నమోదవగా.. ఆ విలువ రూ. 2.05లక్షల కోట్లుగా ఉందని ఆర్‌బీఐ తెలిపింది. అయితే ఈ కేసుల్లో దర్యాప్తు సంస్థలు ఇప్పటికే చర్యలు తీసుకున్నాయా.. లేదా తీసుకుంటున్నాయా అన్న సమాచారం తమ వద్ద లేదని పేర్కొంది.

ఇటీవలి కాలంలో అనేక బ్యాంకు కుంభకోణాలు, మోసాలు వెలుగుచూసిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో నీరవ్ మోదీ, విజయ్ మాల్యా లాంటి పెద్ద పెద్ద వ్యక్తులు నిందితులుగా ఉన్నారు.

# ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకే వెళ్లండి

## రవిప్రకాశ్‌కు సుప్రీం ఆదేశం!



దిల్లీ: టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన హైకోర్టుకే వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. ఈ పిటిషన్‌పై మెరిట్ ఆధారంగా విచారణ జరపాలని తెలంగాణ హైకోర్టుకు ఆదేశాలు జారీచేసింది. రవిప్రకాశ్ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆయన తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించగా.. సర్వోన్నత న్యాయస్థానం పలు ఆదేశాలు జారీచేసింది. జూన్ 10న విచారణ జరిపి ముందస్తు బెయిల్‌పై నిర్ణయం తీసుకోవాలని హైకోర్టుకు సూచించింది. అలాగే, 41ఏ నోటీసు కింద రవిప్రకాశ్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఆయనను తెలంగాణ పోలీసులు అరెస్టు చేయాలనుకుంటే మాత్రం 48గంటలకు ముందుగానే నోటీసులు ఇవ్వాలని స్పష్టంచేసింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున రంజిత్ కుమార్ అనే న్యాయవాది వాదనలు విన్పించారు.

## జీవిఎంసీ కాంట్రాక్టర్లు సమస్యలపై

# నిరంతరం పోరాడతా

### రాష్ట్ర మున్సిపల్ కార్పోరేషన్ కాంట్రాక్టర్ల అసోషియేషన్ అధ్యక్షుడు రొంగలి జగన్నాధం



విశాఖపట్నం: జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోషియేషన్‌కి తాను ఎప్పుడూ అండగా ఉంటూ.. వారి సమస్యలపై నిరంతరం పోరాడతానని రాష్ట్ర మున్సిపల్ కార్పోరేషన్ కాంట్రాక్టర్ల అసోషియేషన్ అధ్యక్షుడు రొంగలి జగన్నాధం అన్నారు. సోమవారం ఓ హోటల్ లో జీవిఎంసీ కాంట్రాక్టర్ల నిర్వహించిన సంయుక్త సమావేశంలో వారి సమస్యలపై ఆయన చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బిల్లులు పెండింగ్ లో ఉన్నప్పటికీ గతప్రభుత్వం బడ్జెట్ కేటాయించకుండా టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లచే పనులు చేయించుకున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో 130 పైగా పెండింగ్ బిల్లులున్నాయని, టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు చిన్న చిన్న కాంట్రాక్ట్ వర్కులు చేసి ప్యాకేజి సిస్టంతో అవినీతికి ఎక్కువగా పాల్పడ్డారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా కాంట్రాక్టర్లను బెదిరింపులు కూడా పాల్పడ్డారన్నారు. వారి సమస్యలపై పోరాడి జీవిఎంసీ కమిషనర్ నుంచి వారికి పెండింగ్ బిలుల్లు సరిచేస్తానని హామీ ఇచ్చేలా పోరాడినందుకు గాను జీవిఎంసీ కాంట్రాక్టర్ల అసోషయేషన్ వారు ఆయనని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పైడి వెంకట సత్యం, వైస్ ప్రెసిడెంట్లు జి. వీరభద్రం, ఆర్. సాధూరావు, గాజువాక జోన్ కాంట్రాక్టర్స్ ప్రెసిడెంట్ పైల కృష్ణారావు మరియు వి. సత్యనారాయణ, బి. వెంకటరావు, సిహెచ్. ప్రసాదరావు, పి.ఎస్. ప్రసాద్, రాజాన వెంకటరావు, ఎస్. రవీంద్రనాధ్ మరియు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సిబ్బంది, చీఫ్ ఇంజనీర్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్, ఎగ్జామినర్, ఎడిషనల్ కమిషనర్ ఫైనాన్స్, అకౌంట్ ఆఫీసర్, ఎగ్జామినార్ ఆఫ్ అకౌంట్స్, గ్రేటర్ కాంట్రాక్టర్ల అసోషియేన్ సభ్యులు తదితరుల పాల్గొన్నారు.

# ఐఏఎఫ్ ఏఎన్-32 విమానం అదృశ్యం

న్యూదిల్లీ: భారత వైమానిక దళానికి చెందిన ఐఏఎఫ్ ఏఎన్ -32 విమానం అదృశ్యమైంది. విమానంలో 8 మంది సిబ్బంది, ఐదుగురు ప్రయాణికులు ఉన్నారు. మధ్యాహ్నం 1గంట తర్వాత ఈ విమానంతో సంబంధాలు తెగిపోయాయని అధికారులు వెల్లడించారు. అసోంలోని జొర్హాత్ విమానాశ్రయం నుంచి సోమవారం మధ్యాహ్నం 12.24కు ఈ విమానం బయల్దేరింది. ఇది అరుణాచల్ ప్రదేశ్‌లోని మెన్‌చుకా వైమానిక స్థావరానికి చేరాల్సిఉంది. అయితే, గాలిలోకి ఎగిరిన 35 నిమిషాల తర్వాత విమానంతో గ్రౌండ్ సిబ్బందికి సంబంధాలు తెగిపోయాయి. విమానం ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇందుకోసం సుఖోయి-30 యుద్ధ విమానంతో పాటు సీ-130 ప్రత్యేక ఎయిర్‌క్రాఫ్ట్‌ను అధికారులు రంగంలోకి దించారు.

### రాజ్‌నాథ్ సింగ్ స్పందన..

ఏఎన్-32 విమాన అదృశ్యంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. కొన్ని గంటలుగా ఆచూకీ తెలియకుండా పోయిన ఐఏఎఫ్ ఏఎన్-32 ఎయిర్‌క్రాఫ్ట్ గురించి భారత వైమానిక దళ వైస్ చీఫ్, ఎయిర్ మార్షల్ రాకేశ్ సింగ్ భాదౌరియాతో మాట్లాడాను. దాని ఆచూకీ కనుగొనేందుకు ప్రారంభించిన ప్రయత్నాల గురించి ఆయన నాకు వివరించారు.

# భాగ్యనగరంలో కారుమబ్బులు.. భారీ వర్షం!



హైదరాబాద్: హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3గంటల సమయం వరకు తీవ్ర ఎండతో ఉక్కిరిబిక్కిరైన జనానికి సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. హైదరాబాద్ అంతా కారు మబ్బులు కమ్ముకోవడంతో నగరం చీకటిమయంగా మారింది. సాయంత్రం 5గంటలకే వాతావరణమంతా మబ్బులతో చల్లబడింది. నగరంలోని శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, జీడిమెట్ల, ఈఎస్ఐ, ఎస్సార్‌నగర్, మైత్రివనం, మాదాపూర్, సోమాజిగూడ, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురవగా.. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, కుషాయిగూడ, మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్ ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో గంటపాటు వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు.

వర్షం కారణంగా ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు జీహెచ్‌ఎంసీ కమిషనర్ దానకిశోర్ వెల్లడించారు. ఇప్పటికే అత్యవసర బృందాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రోడ్లపై పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల వద్ద వాహనాలు నిలపవద్దని ప్రజలకు సూచించారు. ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలుచోట్ల చెట్లు విరిగిపడినట్టు సమాచారం.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com